జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి శనివారం 11 జనవరి 2025 సంపుటి : 15 సంచిక : 285 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఆ నోట్లు ఎక్కడ?

- మిస్టరీగా మారిన రూ.6,700 కోట్లు..
- ఇప్పటికీ తిరిగి రాని నోట్లు..
- రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది.
- భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశం
- 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు

# బ్రాండ్ ఏపీ

- గత పాలకుల వల్ల అన్ని రంగాలు పతనం
- నిర్మాణ రంగంపై ప్రత్యేక దృష్టి
- గత పాలకులు అన్ని రంగాలను పతనం చేశారు
- నరెడ్కో ప్రాపర్టీ షోలో సీఎం చంద్రబాబు
- ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం
- నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి.
- బ్రాండ్ ఏపీ ముందుకెళ్తోంది



**గుంటూరు**

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణ రంగం అభివృద్ధిపై దృష్టి సారించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఉచిత ఇసుకతో నిర్మాణ రంగానికి ఊతమిచ్చామన్నారు. నిర్మాణ రంగం నిరంతరం జరిగే ప్రక్రియ అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా - మిగతా3లో




## జగన్ శవరాజకీయాలు మళ్లీ మొదలుపెట్టారు

- బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత
- తిరుపతికి వచ్చిన జగన్.. తొక్కిసలాట బాధితులను పరామర్శించి అనంతరం శవరాజకీయాలకు తెరతీశారు
- ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ చిన్నాన వైఎస్ వివేకా గొడ్డలిపోటు ఎలా జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు
- ఎన్నికల్లో గెలిచేందుకు కోడి కత్తి డ్రామాను జగన్ ఎంత ఆసక్తికరంగా రక్తికట్టించారే విషయం సైతం ప్రజలందరికీ తెలుసు


**కర్నూలు**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత స్పందించారు. తిరుమల వెంకన్న వైకుంఠ ద్వార దర్శన టికెట్ల కోసం వెళ్లి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్ అయ్యారని, రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా - మిగతా3లో

## రాజధానిలో అభివృద్ధి పనులకు టెండర్లు



- ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధింపు
- ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు సీఆర్‌డీఏ టెండర్లు
- వైసీపీ నిర్లక్ష్యంతో నిలిచిన పనులను పూర్తి చేసేందుకు బిడ్లు ఆహ్వానం
- రూ.2,816 కోట్ల విలువైన పనులకు టెండర్‌లను పిలిచింది సీఆర్డీఏ
- బిడ్లను దాఖలు చేసేందుకు ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధించింది.



## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం

- గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు
- హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలు
- అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నది
- శరద్ పవార్ ప్రశంస

## గత ప్రభుత్వం.. ప్రభుత్వ డెయిరీలను చంపేసింది

- కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు
- మీరు ఇచ్చిన విజయంతో రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- దేశం రుణం తీర్చుకోవాలని యువతకు ఆయన పిలుపు
- పల్లె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక



**కాకినాడ/అమరావతి**

రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులం షెడ్లు ఏర్పాటు చేశామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లను శుక్రవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఈ ఏడాది సంక్రాంతి వేడుకలను అద్భుతంగా జరుపుకుందామని అనుకున్నామన్నారు. కానీ తిరుపతిలో తొక్కిసలాట ఘటన తనను - మిగతా3లో



## మోదీతో చంద్రబాబుతో సక్రమ సంబంధం

- జగన్‌ది అక్రమ సంబంధం.. వైఎస్ షర్మిల ఎద్దేవా
- అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారు
- సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారు
- ప్రజలు సమానంగా,స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే

**అమరావతి**

బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి పార్లమెంట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హేళనగా మాట్లాడారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అంబేద్కర్ పేరును ఫ్యాషన్ అంటూ అవమానించారని మండిపడ్డారు. సభలో అంబేద్కర్ పేరు చెప్పగానే బీజేపీ ఎంపీలు నవ్వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ పోస్టర్‌ను రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ శ్రీ మాణిక్యం ఠాగూర్‌తో కలిసి వైఎస్ షర్మిల ఆవిష్కరించారు. - మిగతా3లో

## తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం

- 25 లక్షల నగదు.. కుటుంబంలో ఒకరికి జాబ్..
- తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం
- తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారు



**తిరుపతి**

తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు టీటీడీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. తొక్కిసలాటలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం అందజేయాలని టీటీడీ తీర్మానించిందని బీఆర్ నాయుడు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు - మిగతా3లో

# భారత కూటమిలో బీటలు



**న్యూఢిల్లీ :** భారత కూటమిలో వచ్చిన బీటలు ఇప్పుడిప్పుడే బయటపడ్డాయి. ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ తర్వాత, ఇప్పుడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఇండియా బ్లాక్ ఉనికి గురించి ప్రశ్నలు లేవనెత్తారు. ఇందులో ఎజెండా లేదా నాయకత్వం లేదని ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమి సభ్యులందరినీ సమావేశానికి పిలవాలని ఆయన అన్నారు. ఈ కూటమి లోక్‌సభ ఎన్నికలకే పరిమితమైతే దానిని త్వరలో ముగించాలన్నారు. కానీ అది అసెంబ్లీ ఎన్నికలు కూడా అయితే, మనం కలిసి కూర్చుని కలిసి పనిచేయాల్సి ఉంటుందని అబ్దుల్లా ఇక్కడ విలేకరులతో అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇండియా బ్లాక్‌లో చీలిక తెరపైకి వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపి సహా అనేక పార్టీలు కాంగ్రెస్‌ను దాటవేసి ఆప్‌కు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించాయి. ఇండియా బ్లాక్ ఉనికి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇండియా బ్లాక్ లోక్‌సభ ఎన్నికలకు మాత్రమే అని ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ చేసిన ప్రకటనపై స్పందిస్తూ, తనకు గుర్తున్నంత వరకు దానికి ఎటువంటి కాలపరిమితి నిర్ణయించబడలేదని నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు అన్నారు. సమస్య ఏమిటంటే ఇండియా బ్లాక్ సమావేశాన్ని పిలవలేదు. ప్రధాన నాయకత్వం, పార్టీ లేదా భవిష్యత్తు వ్యూహం (ఇండియా బ్లాక్‌లో) ఎజెండా గురించి స్పష్టత లేదని ఆయన పేర్కొన్నారు. పొత్తు కొనసాగుతుందా లేదా అనేది కూడా స్పష్టంగా లేదు. బహుశా ఢిల్లీ ఎన్నికల తర్వాత, ఇండియా బ్లాక్ సభ్యులను సమావేశానికి పిలిపించి, అప్పుడు పరిస్థితి స్పష్టమవుతుందని అబ్దుల్లా అన్నారు. వచ్చే నెలలో జరగనున్న ఢిల్లీ ఎన్నికలకు ముందు ఆప్ కు పెరుగుతున్న మద్దతు గురించి మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, "ఢిల్లీ ఎన్నికలతో మాకు ఎటువంటి సంబంధం లేదు కాబట్టి నేను ఇప్పుడే దాని గురించి ఏమీ చెప్పలేను" అని అబ్దుల్లా అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు బిజెపిని ఎలా బలంగా ఎదుర్కోవాలో నిర్ణయిస్తాయి. గతంలో కూడా ఢిల్లీలో ఆప్ రెండుసార్లు విజయం సాధించిందని అబ్దుల్లా పేర్కొంటూ, "ఈసారి ఢిల్లీ ప్రజలు ఏమి నిర్ణయిస్తారో వేచి చూడాలి" అని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా అలయన్స్ ఓటమి తర్వాత, ఇండియా అలయన్స్ ఉనికి గురించి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకత్వం గురించి ప్రశ్న లేవనెత్తుతూ ఇండియా బ్లాక్‌కు నాయకత్వం వహించడానికి తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఆ తర్వాతే ఇండియా బ్లాక్ గురించి చర్చ మొదలైంది.

**మోడీ చెప్పినట్టుగానే...**

ఇండియా కూటమికి బీటలు వారాయి అని వార్తలు వస్తున్న నేపథ్యంలో.. జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహార సాగుతోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి అని అనుకుంటే తప్పనిసరిగా దాని మూసివేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి వ్యూహాలు రచించకపోవడం.. ఒకవేళ అవి రచించినా అమల్లో పెట్టకపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రీయ జనతా నేత తేజస్వి యాదవ్ ఇండియా కూటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేవలం పార్లమెంటు ఎన్నికల వరకే ఇండియా కూటమి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీలు తమ అవసరాల దృష్ట్యా స్థానిక ఎన్నికల్లో పోటీ చేయవచ్చని పేర్కొన్నారు. కలిసి పోటీ చేయాలని సందర్భం వచ్చినప్పుడు.. ఒంటరిగానే ఎన్నికల బరిలో ఉండి.. తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చని పేర్కొన్నారు. తేజస్వి యాదవ్ ఈ వ్యాఖ్యలు చేయడంతో? జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. " ఇండియా కూటమికి బీటలు వారాయి. ఇకపై ఆ కూటమి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. ఈ లెక్కన చూస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు నిజమవుతున్నాయి. ఇవే గనుక మునుముందు కొనసాగితే దేశంలో బలమైన ప్రతిపక్షం అంటూ ఉండదు. మోడీ ఆడుతున్న గేమ్లో ఇండియా కూటమి చిక్కి విలవిలలాడిపోవడం అత్యంత దారుణమని" రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కారణం..



ముంబై: ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్ పవార్ మాట్లాడారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందుత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు. కాగా, అంకితభావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బీజేపీ విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17 కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు, ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బీజేపీ తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.

## అ నోట్లు ఎక్కడ?




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది. అయితే 1.88 శాతం కరెన్సీ నోట్లు ఇంకా వెనక్కి రాలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనవరి 1, 2025న అధికారికంగా ప్రకటించింది. ఆర్‌బీఐ డేటా ప్రకారం, తిరిగి రాని కరెన్సీ నోట్లు రూ.6,691 కోట్లు ఉందని తెలిపింది. 2023లో రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకున్నారు. తదనంతరం, భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంకులతో పాటు ప్రభుత్వ ఆమోదం పొందిన స్థలాల్లో డిపాజిట్ చేశారు. ఈ పథకం చెలామణిలో ఉన్నప్పుడు మొత్తం రూ.2000 నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇది డిసెంబర్ 31, 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాం కాలు తెలిపాయి. అంటే చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.12 శాతం తిరిగి వచ్చినట్లు ఆర్బీఐ ప్రకటించింది. దానికి సంబంధించి రూ.2 వేల నోట్లలో 1.88 శాతం తిరిగి రాలేదు. ఆర్‌బీఐ అధికారిక గణాంకాల ప్రకారం దీని విలువ రూ.6,691 కోట్లు.

**ప్రింటింగ్ నిలిపివేత**

గతంలో 2018-19లో రూ.2 వేల నోట్ల ముద్రణ నిలిచిపోయింది. అంటే రూ.1000, రూ.500 నోట్ల రద్దు తర్వాత ప్రజలకు డబ్బులు అందడంలో ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలోనే రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టారు. ఈ లక్ష్యం నెరవేరిన తర్వాత రూ.2వేల నోట్ల ముద్రణ నిలిపివేసింది.

## కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి గుడ్ న్యూస్.. బెయిల్ మంజూరు



హిందుత్వ సిద్ధాంతకర్త వీడీ సావర్కర్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై దాఖలైన పరువు నష్టం కేసులో కాంగ్రెస్ నేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ క్రమంలో పూణేలోని ప్రత్యేక కోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరైన తర్వాత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌కు రూ.25,000 పూచీకత్తుపై కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీనియర్ కాంగ్రెస్ నేత మోహన్ జోషి కోర్టులో పూచీకత్తుగా హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకుడికి కోర్టు ముందు హాజరు కావడానికి శాశ్వత మినహాయింపు ఇచ్చిందని గాంధీ తరపున వాదించిన న్యాయవాది మిలింద్ పవార్ అన్నారు. ఈ కేసు తదుపరి విచారణ ఫిబ్రవరి 18న జరుగుతుందని పవార్ తెలిపారు. సావర్కర్ మనవడు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. మార్చి 2023లో లండన్‌లో గాంధీ చేసిన ప్రసంగానికి సంబంధించినది. రాహుల్ తన ప్రసంగంలో స్వాతంత్ర్య సమరయోధుడు రాసిన పుస్తకం గురించి కొన్ని వ్యాఖ్యలు చేశారు.

## దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం..

### చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్అండ్‌టీ చైర్మన్ ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

## ఉగ్రవాదులున్న జైలు వద్ద డ్రోన్.. 8 రోజుల తర్వాత గుర్తింపు



**భోపాల్:** ఉగ్రవాదులను ఉంచిన జైలు వద్ద డ్రోన్ ల్యాండ్ అయ్యింది. కెమెరాలున్న దీనిని 8 రోజుల తర్వాత భద్రతా సిబ్బంది గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ జైలులోని భద్రతా ప్రమాణాలపై విమర్శలు వెల్లువెత్తాయి. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ సంఘటన జరిగింది. అక్కడి కేంద్ర కారాగారంలో కరుడు గట్టిన 69 మంది ఉగ్రవాదులను ఉంచిన ప్రత్యేక సెల్ బీ బ్లాక్ సమీపంలో ఒక డ్రోన్ పడి ఉంది. జనవరి 8న భద్రతా సిబ్బంది దీనిని గుర్తించారు. కాగా, కెమెరాలున్న చైనా తయారీ డ్రోన్ భోపాల్ జైలు వద్ద కనిపించడం కలకలం రేపింది. డిసెంబర్ 31న అది అక్కడ ల్యాండ్ అయినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా భద్రతా సిబ్బంది తెలుసుకున్నారు. గత ఎనిమిది రోజులుగా జైలు ప్రాంగణంలో ఆ డ్రోన్ ఉన్నప్పటికీ ఎవరూ గమనించలేదు. ఈ నేపథ్యంలో ఆ జైలులో భద్రతా లోపాలు, సిబ్బంది నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు ఆ డ్రోన్ యజమాని స్థానిక డాక్టర్ స్వప్నిల్ జైన్‌గా పోలీస్ అధికారులు గుర్తించారు. అతడి కుమారుడి కోసం కొన్న ఆ డ్రోన్ డిసెంబర్ 31న నియంత్రణ కోల్పోయి జైలు సమీపంలో పడినట్లు తెలుసుకున్నారు. కాగా, ఐఎస్‌వో సర్టిఫైడ్ భోపాల్ జైలులో జామర్లు, సీసీటీవీలు సహా బహుళ స్థాయి భద్రత ఉన్నప్పటికీ వారం రోజులకు పైగా ఆ డ్రోన్‌ను భద్రతా సిబ్బంది గుర్తించకపోవడం ఆందోళన రేపింది. ఈ నేపథ్యంలో జైలు వద్ద భద్రతను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జైలు, పరిసర ప్రాంతాలను 'నో-ఫ్లై జోన్'గా పరిగణించాలని యోచిస్తున్నది.


**POONAWALLA FINCORP**

**పూనావాల ఫిన్‌కార్ప్ లిమిటెడ్**

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నం. 2401, 24వ అంతస్తు, ఆల్టిమస్, Dr. G M భోసలే మార్గ్, వర్లీ, ముంబై - 400 018 (మహారాష్ట్ర)
నమోదిత కార్యాలయం: 201 మరియు 202, 2వ అంతస్తు, AP81, కోరేగావ్ పార్క్ అనెక్స్, ముండ్వా, పూణే - 411 036 (మహారాష్ట్ర)

అనుబంధం IV [రూల్ 8(1) చూడండి]
స్వాధీనం నోటీసు
(స్థిరాస్తి కోసం)

అయితే, దిగువ సంతకందారు పూనావాల ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్) పైన పేర్కొన్న కార్పొరేట్/రిజిస్టర్ ఆఫీస్‌కు చెందిన అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇప్పటినుండి "పేర్కొన్న చట్టం" సూచించబడుతుంది) కింద మరియు పేర్కొన్న చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13 (2) కింద రూల్ 3తో చదవబడిన అధికారాలను అమలు చేయడంలో ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని దిగువ రుణగ్రహీతలకు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీతలు ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, 9 జనవరి 2025 నాటికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని పేర్కొన్న రూల్ 8తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13 (4) కింద అతనికి/ఆమెకు అందించబడిన అధికారాల అమలులో క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించకూడదని హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తికి సంబంధించిన ఏదైనా లావాదేవీలు పూనావాలా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (గతంలో మాగ్మా ఫిన్‌కార్ప్ లిమిటెడ్ ) యొక్క మొత్తం మరియు వడ్డీకి లోబడి ఉంటుంది.
సెక్యూర్డ్ అసెట్స్‌ను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత దృష్టికి తేవడం జరిగింది. స్వాధీనం చేసుకున్న ఆస్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి:

| రుణగ్రహీతల పేరు | ఆస్తి వివరణ | స్వాధీనం చేసుకున్న తేదీ | చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు తేదీ | డిమాండ్ నోటీసులో అమౌంట్ (రూ.) |
|---|---|---|---|---|
| కె రామచంద్రుడు<br>శ్రీ సుపల ప్లాస్టిక్స్<br>శుభరత్నమ్మ కొమర్ల<br>కె హరిప్రసాద్ | జల్‌పల్లి గ్రామం, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, జల్‌పల్లి గ్రామపంచాయత్ కింద, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ చంపాపేట వద్ద సర్వే నెం. 122, సర్వే నెం. 49, 140 చదరపు గజాలు లేదా 117.05 చదరపు మీటర్లకు సమానమైన, ఓపెన్ ల్యాండ్ బేరింగ్ ప్లాట్ నెం. 122 యొక్క యొక్క మొత్తం భూభాగం మరియు పరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం. 123, దక్షిణం: ప్లాట్ నెం. 121, తూర్పు: 15' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 103 | 09.01.2025 | 19.08.2024 | లోన్ నం. HL/0026/H/13/000089 రూ. . 23,27,274/- (రూపాయలు ఇరవై మూడు లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల డెబ్బై నాలుగు మాత్రమే)తో పాటు 19.08.2024 నుండి రియలైజ్ అయ్యే వరకు వడ్డీ @ 18.05% చెల్లించాలి |

స్థలం: రంగారెడ్డి
తేదీ: 11.01.2025

అధీకృత అధికారి
పూనావాల ఫిన్‌కార్ప్ లిమిటెడ్
(సంతకం)


## మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ బీజేపీలో చేరిక

'మేము తిరిగి వస్తామనే నినాదంతో జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి, ఒడిశా గవర్నర్ రఘువర్ దాస్ ఈరోజు బీజేపీలో చేరారు. శుక్రవారం రాంచీలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రఘువర్ దాస్ రెండోసారి పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. బీజేపీ సభ్యత్వం తీసుకున్న తర్వాత, రఘువర్ దాస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. 'ఒడిశా గవర్నర్ పదవికి రాజీనామా చేయడం ద్వారా, ఆయన ఇప్పుడు తన పాత పాత్రకు తిరిగి వస్తున్నట్లు చెప్పారు. గవర్నర్‌గా ఉండటం గౌరవానికి సంబంధించిన విషయమన్నారు.

**కొత్త ఏడాది.. కొత్త ఉత్సాహంతో**

2024 సంవత్సరం నుంచి పాఠాలు నేర్చుకుంటూ 2025 కొత్త సంవత్సరంలో కొత్త శక్తి, కొత్త ఉత్సాహం, కొత్త ఉత్సాహంతో, అందరూ బీజేపీ కార్యకర్తలు ప్రజా ప్రయోజనాల కోసం పోరాడి విజయం సాధించాలని మాజీ ముఖ్యమంత్రి అన్నారు. జనవరి 10 తనకు చారిత్రాత్మకమైన రోజు అని రఘువర్ దాస్ అన్నారు. 1980లో ఈ రోజున, ఆయన బీజేపీలో ప్రాథమిక సభ్యుడయ్యారు. ఇప్పుడు ఆయన రెండో సారి బీజేపీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారు.

## 'ఇండియా' బ్లాక్ శాశ్వతం..

### కేవలం ఎన్నికల్లో పోటీ కోసం కాదు: ఫరూక్ అబ్దుల్లా



**శ్రీనగర్:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ శాశ్వతమని జమ్ముకశ్మీర్ మాజీ సీఎం, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా అన్నారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసమే కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఇండియా' బ్లాక్‌లో భాగమైన ఆప్, కాంగ్రెస్ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరస్పరం తలపడుతున్నాయి. ఈ కూటమికి చెందిన టీఎంసీ, శివసేన (యూబీటీ) వంటి పార్టీలు ఆప్‌కు మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి ఐక్యత, మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే అయితే ఈ కూటమిని ముగించవచ్చని ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా గురువారం సూచించారు. కాగా, ఈ పరిణామాల నేపథ్యంలో 'ఇండియా' కూటమి భవిష్యత్తు గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఫరూక్ అబ్దుల్లా సమాధానమిచ్చారు. ఈ కూటమి కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం కోసం కాదని తెలిపారు. దేశాన్ని బలోపేతం చేయడం, ద్వేషాన్ని తొలగించడం కోసమని చెప్పారు. 'ఈ కూటమి శాశ్వతం. ఇది ప్రతి రోజు, ప్రతి క్షణానికి సంబంధించినది' అని అన్నారు. అయితే ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో పోరాటం చేయదని తెలిపారు. జమ్ముకశ్మీర్ సమస్యలను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని స్పష్టం చేశారు.

# బ్రాండ్ ఏపీ



-మొదటిపేజీ తరువాయి

అభివద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాం. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారని పేర్కొన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వైసీపీ పాలనలో నిర్మాణ రంగం పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. నిర్మాణ రంగానికి తాము ఊతమిచ్చామని ఆయన వివరించారు. శుక్రవారం గుంటూరులో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.

అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో అన్ని రంగాలు పతనావస్థకు చేరాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకురావాల్సి ఉందన్నారు.

కొత్త ఏడాదిలో నిర్మాణ రంగం అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా ఉందని గుర్తు చేశారు. ప్రజలు తమను నమ్మి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో భారీ విజయం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణాన్ని ప్రారంభించామని ఆయన స్పష్టం చేశారు. అందులోభాగంగా రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ.. తాజాగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చెప్పారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు. బ్రాండ్ ఏపీ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోందన్నారు.

భూ కబ్జాకారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా భూ సమస్యల దరఖాస్తులు తమకు వస్తున్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అక్రమాలే భూ సమస్యలకు ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని నష్టపోయారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంటు సాధన కోసం కృషి చేస్తున్నామని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## జగన్ శవరాజకీయాలు మళ్లీ మ్నొదలుపెట్టారు

-మొదటిపేజీ తరువాయి

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. మరోవైపు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, సిబ్బందికి సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. వేంకటేశ్వర స్వామివారికి సంబంధించి ఆ పుణ్య క్షేత్రంలో ఎటువంటి తప్పిదాలకూ అవకాశం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వారిని ఆదేశించినట్లు మంత్రి సవిత చెప్పుకొచ్చారు.

**జగన్ శవరాజకీయాలు..**

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మళ్లీ శవరాజకీయాలు మొదలుపెట్టారని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతికి వచ్చిన జగన్.. తొక్కిసలాట బాధితులను పరామర్శించి అనంతరం శవరాజకీయాలకు తెరతీశారని మంత్రి ధ్వజమెత్తారు. ఫ్యాన్ పార్టీ అధినేత జగన్ చిన్నాన వైఎస్ వివేకా గొడ్డలిపోటు ఎలా జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని సవిత చెప్పుకొచ్చారు. ఎన్నికల్లో గెలిచేందుకు కోడి కత్తి డ్రామాను జగన్ ఎంత ఆసక్తికరంగా రక్తికట్టించారో విషయం సైతం ప్రజలందరికీ తెలుసని మంత్రి మండిపడ్డారు. జగన్ శవరాజకీయాలు గతంలోనూ పలుసార్లు తెలుగు ప్రజలందరూ చూశారని సవిత ధ్వజమెత్తారు.

**చంద్రబాబు అంటే అది..**

అధికారం ఉన్నా, లేకున్నా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే సీఎం చంద్రబాబు అహర్నిశలు పాటుపడుతారని మంత్రి సవిత చెప్పుకొచ్చారు. రాయలసీమలో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయినప్పుడు 30 మంది ప్రాణాలు కోల్పోయారని మంత్రి గుర్తు చేశారు. వరదలకు ఏకంగా ఐదు గ్రామాలు మునిగిపోయాయని, ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి చెప్పుకొచ్చారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు.. అన్నమయ్య ప్రాజెక్టు వద్దకు వెళ్లి మృతుల కుటుంబాలు, క్షతగాత్రులను పరామర్శించారని మంత్రి సవిత గుర్తు చేశారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రతి కుటుంబానికీ రూ.లక్ష విరాళంగా అందచేశారని మంత్రి చెప్పుకొచ్చారు. నిత్యం ప్రజల కోసం ఆలోచించే సీఎం చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మంత్రి సవిత ఆగ్రహించారు.

# గత ప్రభుత్వం.. ప్రభుత్వ డెయిరీలను చంపేసింది

-మొదటిపేజీ తరువాయి


తీవ్రంగా బాధించిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని మాములుగా నిర్వహిస్తున్నామని వివరించారు. కూటమి విజయం అంటే.. ప్రజలు, రాష్ట్రం ఉమ్మడి గెలుపు అని ఈ సందర్భంగా సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మీరు ఇచ్చిన విజయంతో రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. దేశం రుణం తీర్చుకోవాలని ఈ సందర్భంగా యువతకు ఆయన పిలుపు నిచ్చారు. పల్లె రుణం తీర్చుకోవాలన్నది తన కోరిక అని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. అయితే గ్రామాల్లో విధులు నిర్వహించే క్రమంలో మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. తాము అండగా ఉంటామని అధికారులకు పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు.

6 నెలల్లో ఏం చేశారని అడిగిన వారికి చెబుతున్నానంటూ .. తాము ఈ కాలంలో 12,500 గోకులాలు నిర్మించామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందన్నారు. భవిష్యత్తులో మరో 20 వేల గోకులాలు ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. గత ప్రభుత్వం అమూల్‌ను తీసుకొచ్చి.. ప్రభుత్వ డెయిరీలను చంపేసిందని మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వం గోకులాలపై సైతం దృష్టి పెట్టలేదన్నారు. అయితే గోవులు, గోకులాలను సంరక్షించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు నిచ్చారు.

మరోవైపు.. ఈ ఆరు నెలల్లో కూమిటి ప్రభుత్వం ఏమి చేసిందంటూ వైసీపీ అగ్రనేతలు పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై విధంగా సమాధానమిచ్చారు.

**టీటీడీ పాలక మండలి క్షమాపణ చెప్పి తీరాల్సిందే**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై టీటీడీ పాలక మండలి క్షమాపణ చెప్పాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



అన్నారు. డిప్యూటీ సీఎంగా ప్రభుత్వంలో ఓ బాధ్యత గల వ్యక్తిగా ఘటనపై ప్రజలకు క్షమాపణ చెప్పానని, తానే క్షమాపణ చెప్పినప్పుడు మీరు కూడా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో, ఏఈవో క్షమాపణ చెప్పి తీరాల్సిందేనని అన్నారు. పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లు ప్రారంభించిన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. బాధితుల ఆర్తనాధాలు వింటే బాధ ఏంటో అర్థమవుతుందని సూచించారు. క్షమాపణ చెప్పి తీరాలని, వేరే దారి లేదని అన్నారు. క్షమాపణ చెప్పటం వల్ల పోయిన ప్రాణాలు రావు కాని, మీరు కోరే క్షమాపణతో ప్రజలు గౌరవంగా ఫీలవుతారని అన్నారు. గరుడ ఉత్సవాలకు నాలుగు లక్షల మంది వస్తే విజయవంతంగా నిర్వహించగా కేవలం 2500 మంది ఉన్న స్థలంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల దురదృష్టకర ఘటన జరిగిందని అన్నారు.

**హనీమూన్ పిరియడ్ అయిపోయింది**

ఆరు నెలల హనీమూన్ పిరియడ్ అయిపోయింది. ఇప్పటివరకూ అధికారులను కూర్చొబెట్టి సమీక్షలు నిర్వహించా. ఇకపై సక్రమంగా పనిచేయని అధికారులను సహించే లేదని ఎక్కడికక్కడా నిలదీతలే ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 15 ఏండ్ల పాటు కూటమితో కలిసి ఉండాలని శక్తి పీఠం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్నానని అన్నారు. కాని అధికార యంత్రాంగం సహకారం కావాలని కోరారు. ఉద్యోగుల కష్టాలు తనకు తెలుసని అన్నారు . తనకు అధికారం అలంకారం కాదని, బాధ్యతగా గుర్తించానని వెల్లడించారు. పిఠాపురంలో శాంతి భద్రతలు భంగం వాటిల్లితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎవరి బాధ్యత వాళ్లు సరిగా నిర్వహించినట్లయితే తిరుపతి లాంటి ఘటనలు పునరావృతం కావని అన్నారు. ఒక్క అధికారి సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు క్షతగాత్రులు కావడంతో జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం ఫలితం అనుభవించాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ విధుల్లో లోపం రాకుండా పనిచేసినప్పుడే ప్రజలకు , ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు రావని వెల్లడించారు. గత ప్రభుత్వంలో అలవాటుపడి కొంతమంది పనిచేయడం మానేశారని ఆరోపించారు.రాజ్యాంగం ఇచ్చిన విధులను సంపూర్ణంగా పరిరక్షించాలని, తప్పు చేసిన వారు ఎంతటి వారిపైన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. నిన్న తిరుపతి పర్యటనలో తనను చూసి కేరింతలు, ఈలలు కొట్టడాన్ని తప్పుపడుతూ యువత సందర్భోచితంగా వ్యవహరించాలని సూచించారు. పిఠాపురం నియోజకవర్గంలో ఈవ్ టీచింగ్ అనేది మరోసారి కనిపించవద్దని, ఆ దిశగా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలో నేరాలను పూర్తిగా అదుపులోకి తీసుకురావాలని సూచించారు. వైసీపీ ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ హయాంలో నడిచే డెయిరీలను మూసివేసిన నాయకులు సొంత డెయిరీలు ఏర్పాటు చేసుకున్నారని దుయ్యబట్టారు.

## మోదీతో చంద్రబాబుతో సక్రమ సంబంధం..



-మొదటిపేజీ తరువాయి

అనంతరం వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం రాసింది అంబేద్కర్ అని.. ఆయన రాసిన రాజ్యాంగం నేటికీ మనకు శాసనమని అన్నారు. మన ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. ప్రజలు సమానంగా,స్వేచ్ఛగా, సగౌరవంగా బతుకుతున్నారు అంటే రాజ్యాంగం కల్పించిన హక్కు వల్లే అని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో అంబేద్కర్ వెలుగు నింపారని.. అంటరానితనం నిర్మూలనపై అంబేద్కర్ జీవితకాలం పోరాటం చేశారని చెప్పారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అంబేద్కర్ జపం చేస్తుందని స్పష్టం చేశారు.

పార్లమెంట్ సాక్షిగా బీజేపీ రాజ్యాంగాన్ని హేళన చేస్తుంటే ఏపీకి చెందిన టీడీపీ, వైసీపీ, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఏపీ ప్రజలను ప్రధాని మోదీ వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. హోదా ఇస్తామని మోసం చేశారని.. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదని అన్నారు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన చేయలేదని విమర్శించారు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదని అన్నారు. ఏపీ ప్రజలను దారణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబు సక్రమ సంబంధం%ొ% జగన్‌ది అక్రమ సంబంధమని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. బడుగు బలహీన వర్గాల ఓట్లుతో గెలిచిన జగన్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారని విమర్శించారు. రాజశేఖర్ రెడ్డి మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారని గుర్తుచేశారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారని నిలదీశారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమేనని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని తెలిపారు. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయకుంటే మోదీ వెంటనే అమిత్ షాను బర్తరఫ్ చేయాలన్నారు.

## తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరం



-మొదటిపేజీ తరువాయి


భక్తులకు రూ 5 లక్షలు పరిహారం, స్వల్పంగా గాయపడ్డ 31 మంది భక్తులకు రూ 2 లక్షలు పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికే చెక్కులు సిద్ధం చేశామని చెప్పారు. రేపు బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తామని పేర్కొన్నారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మృతుల కుటుంబాల్లోని పిల్లల విద్య ఖర్చులు టీటీడీనే భరిస్తుందని తెలిపారు.

తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారని బీఆర్ నాయుడు తెలిపారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలనే చేశారా అనే అంశంపై విచారణ చేయిస్తామని చెప్పారు. విచారణ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఇలాంటి తొక్కిసలాట ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తామని చెప్పారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఆ పది మందికి మంత్రులకు డేంజర్ బెల్స్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆర్నెల్లలోనే కొందరు మంత్రులతో ప్రభుత్వానికి తలనొప్పులు తప్పడం లేదు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధుల వంటి విషయాల్లో ప్రభుత్వం సాధించిన విజయాల కంటే కొందరు మంత్రుల వ్యవహారాలకే జనంలో ఎక్కువ పబ్లిసిటీ లభించింది. ముఖ్యమంత్ర పదేపదే చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా సాగిస్తున్న వ్యవహారాలతో చికాకులు తప్పడం లేదు.ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం అంత సులువుగా ఏమి జరగలేదు. ఐదేళ్ల ప్రతి పక్షంలో సవాళ్లు, అవమానాలు, కష్టాలని అధిగమించి అధికారంలోకి వచ్చారు. టీడీపీ అధ్యక్షుడు 53 రోజుల పాటు జైలు జీవితాన్ని కూడా అనుభవించాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు ఆర్నెల్ల లోనే ఈ విషయాలు మర్చిపోయినట్టు వ్యవహరిస్తున్నారు.అవినీతి వ్యవహారాలకు దూరంగా ఉండాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ముఖ్య మంత్రి పదేపదే చెబుతున్నా కొందరి తీరు మాత్రం మారడం లేదు. ఆర్నెల్లలోనే దాదాపు పది మందికి పైగా మంత్రుల పని తీరుపై తీవ్ర ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో వారి పేర్లపైనే ఎందుకు చర్చ జరుగుతోందనే వాదన కూడా లేకపోలేదు. ఇప్పటి వరకు ఆరోపణలు వచ్చిన వారంతా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే కావడం మరో రకమైన చర్చకు కారణం అవుతోంది.ఏపీ మంత్రుల్లో అందరి కంటే ముందు రవాణా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అందరికంటే ముందు వార్తల్లో నిలిచారు. మంత్రి భార్య ఎస్కార్ట్‌గా రాలేదని పోలీస్ అధికారిని దుర్భాషలాడటం చర్చనీయాంశం అయ్యింది. ఆ తర్వాత అదే బాటలో ఇతర మంత్రులు నడిచారు.ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో చాలామంది తొలిసారి మంత్రి పదవుల్ని దక్కించుకున్న వారే ఉన్నారు. సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇస్తే వారంతా సొంత వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రులంతా అదే ఫాలో అవుతున్నారు. ఏదొక వివాదాన్ని తలకు ఎత్తుకుంటున్నారు.రామ్ ప్రసాద్ రెడ్డి తర్వాత వాసం శెట్టి సుభాష్ వ్యవహార శైలిపై టీడీపీ అధినేత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సీనియర్లను కాదని టీడీపీల వాసంశెట్టి సుభాష్‌కు అవకాశం కల్పించడంతో సొంత పార్టీ నేతలు ఆయనకు వ్యతిరేకంగా మారారు. ఆ తర్వాత మంత్రి పార్థ సారధి, హోంమంత్రి అనిత, రెవిన్యూ మంత్రి ఆనగాని సత్యప్రసాద్, సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇలా ఒకరి తర్వాత ఒకరు కూటమి పార్టీల్లో నేతలు వార్తల్లో నిలిచారు.అయా శాఖల్లో అవినీతి వ్యవహారాలపై పత్రికల్లో ప్రముఖంగా కథనాలు రావడమో, మంత్రులు సంబంధం లేని వ్యవహారాల్లో తల దూర్చి బొప్పి కట్టించుకోడమో జరిగాయి. కొన్ని శాఖల్లో మంత్రులు శృతి మించి సంపాదనపై పడ్డారనే ప్రచారం జరగడంతో ప్రభుత్వానికి ఆర్నెల్లలోనే బోలెడు అప్రతిష్టను మూటగట్టేలా చేసింది. పోస్టింగులు, ప్రమోషన్లలో కొందరు మంత్రులు గల్లాలు తెరవడం, ఆ విషయాలు బయటకు పొక్కడం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేలా చేసింది.అయితే మంత్రుల అవినీతి వ్యవహారాల్లో కొందరి పేర్లే ప్రముఖంగా బయట ప్రచారం జరగడం కూడా వ్యూహాత్మకమేనని భావన కూటమి పార్టీ నేతల్లో ఉంది. అయా పార్టీల్లో అంతర్గతంగా ఉన్న పరిస్థితులతో పాటు సమయం దాటిపోతే మళ్లీ అవకాశం వస్తుందో రాదోననే ఆందోళనతోనే మంత్రులు రెచ్చిపోతున్నారనే వాదన ఉంది.ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో తాము చేసిన పొరపాట్లు, తప్పుల్ని కవర్ చేయడానికి కులం, సామాజిక కార్డులను తెరపైకి తీసుకురావడం కూడా అయా పార్టీలకు కొత్త చిక్కులకు కారణమవుతోంది. తాము మాత్రమే తప్పు చేస్తున్నామా, మిగతా వారు శుద్ధపూసలా తరహా చర్చలతో ప్రధానంగా టీడీపీ ఇరకాటంలో పడుతోంది. కీలక శాఖలు, బాధ్యతలన్నీ కొందరి చేతుల్లో ఉంటే నిధులు లేని, ప్రాధాన్యత శాఖలపై ప్రచారం ఏమిటని వాదిస్తున్నారు. దీంతో అటు ప్రభుత్వ ప్రతిష్టపై ప్రభావంతో పాటు కూటమి పార్టీల తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## రాజధానిలో అభివృద్ధి పనులకు టెండర్లు..



**అమరావతి :** రాజధానిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణంతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు సీఆర్‌డీఏ టెండర్లను పిలిచింది. రాజధానిలో రూ.2816 కోట్లతో అభివృద్ధి పనులకు ఏపీ సీఆర్డీఏ టెండర్లను పిలిచింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రారంభించి.. వైసీపీ నిర్లక్ష్యంతో నిలిచిన పనులను పూర్తి చేసేందుకు బిడ్లు ఆహ్వానించింది. రూ.2,816 కోట్ల విలువైన పనులకు టెండర్‌లను పిలిచింది సీఆర్డీఏ. బిడ్లను దాఖలు చేసేందుకు ఈ నెల 31న సాయంత్రం 4 గంటల వరకు గడువు విధించింది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సాంకేతిక బిడ్లను సీఆర్డీఏ తెరవనుంది. పాలవాగు, గ్రావిటీ కాలువల పనులతో పాటు రాజధాని నగరంలోని వివిధ ప్రాంతాల్లోని రోడ్లకు సంబంధించిన పనులకు టెండర్లను ఆహ్వానించారు. అనంతవరం నుంచి ఉండవల్లి వరకు కొండ వీటి వాగును, దొండపాడు నుంచి కృష్ణాయ పాలెం వరకు పాలవాగును వెడల్పు, లోతు చేసే పని కోసం శాఖమూరులో రూ. 462.26 కోట్లతో 0.03 టీఎంసీ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టనున్నారు. రూ.303.73 కోట్లతో 7.83 కి.మీ. పొడవు కాలువ నిర్మాణం, 0.1 టీఎంసీ సామర్థ్యంతో కృష్ణాయపాలెం రిజర్వాయర్ పనులను చేయనున్నారు. వీటితోపాటు రూ.372.23 కోట్లతో ఈ8 రోడ్డు, రూ.419.96 కోట్లతో ఈ9, రూ.241.67 కోట్లతో ఈ14, రూ.443.84 కోట్లతో ఎన్12, రూ.183.21 కోట్లతో ఎన్6, రూ.364.41 కోట్లతో ఈ3 ఇలా వివిధ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం చేయనున్నారు. వాననీటి మళ్లింపు కాలువలు, తాగునీటి సరఫరా పైపులైన్లు, డ్రెయినేజీలు, పచ్చదనం అభివృద్ధి, పాదచారులు- సైకిల్ ట్రాక్లు, విద్యుత్, కమ్యూనికేషన్ తీగలను అమర్చేందుకు డక్ట్ నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను పలిచింది.

## సంపాదకీయం

# కాంగ్రెస్ అంటే జీర్ణించుకోలేని ప్రధాని!

గతంలో జవహర్ లాల్ నెహ్రూ దగ్గర నుండి కాంగ్రెస్ పార్టీ 'హిందూ' ఫోబియాతో భారతీయ సామాజిక జీవనానికి చెప్పలేని విధ్వంసాలు సృష్టిస్తూ వచ్చింది. నాడు స్వాతంత్ర్య పోరాటంలో తిరుగులేని నాయకత్వం వహించిన కాంగ్రెస్ నేతల అవకాశవాద విధానాలను సవాల్ చేస్తూ ప్రజలలో ప్రాబల్యం పెంచుకుంటున్న హిందూ మహాసభపట్ల చెలరేగిన అభద్రతా భావమే అటువంటి ఫోబియాకు దారితీసిందని చెప్పవచ్చు. ఆ తర్వాత దేశవిభజన సమయంలో కాంగ్రెస్ నిస్తేజంగా మారడం, హిందువుల రక్షణ కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) అగ్రగామిగా నిలబడడంతో ఆ సంస్థ పట్ల అభద్రతా భావం చెలరేగింది. ముందుగా సర్దార్ పటేల్ ద్వారా కాంగ్రెస్ అనుబంధ స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ ను చేరమని అధికారికంగా కాంగ్రెస్ ఆహ్వానించింది. అందుకు ఆ సంస్థ విముఖత వ్యక్తం చేయడంతో ఆ పటేల్ ద్వారానే గాంధీజీ హత్యను సాకుగా తీసుకొని ఆ సంస్థపై నిషేధం విధించింది. ఆ తర్వాత జనతా ప్రభుత్వంలోని సోషలిస్టులలో సైతం ఆర్ఎస్ఎస్పట్ల అభద్రతా భావం ఏర్పడింది. ముందుగా ఆర్ఎస్ఎస్ సైతం జనతా పార్టీలో అనుబంధ సంస్థగా విలీనం కావాలన్నారు. అందుకు ఒప్పుకోకపోవడంతో 'ద్వంద సభ్యత్వం' వివాదంతో నాటి జనతా ప్రభుత్వాన్నే కూల్చివేశారు. కాంగ్రెస్ మొత్తం మీద మూడు సార్లు ఆర్ఎస్ఎస్పై నిషేధం విధించింది. కానీ సాధించింది ఏమీ లేదు. ఎమర్జెన్సీ సమయంలో స్వయంగా ఇందిరా గాంధీ నిషేధ సమయంలో ఆర్ఎస్ఎస్ ప్రతి మూలకు విస్తరించింది అంటూ చెప్పుకురావడం గమనార్హం. హిందూ అనే పదం హిందూ మహాసభ లేదా ఆర్ఎస్ఎస్ తీసుకొచ్చింది కాదనే స్పృహ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఎంతో నష్టపోయి నేడు తన అస్తిత్వంకోసం పోరాడాల్సిన పరిస్థితి తెచ్చుకుంది. ఈ సంస్థలకన్నా ముందు చెన్నైలో 'ది హిందూ' అనే దినపత్రిక ప్రారంభమైంది. బెంగళూరులో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ అనే రక్షణ ఉత్పత్తుల సంస్థ ఏర్పడింది. పలు ప్రభుత్వ రంగ సంస్థలు 'హిందూ' పేరుతో వెలిశాయి. ఇప్పుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి సైతం 'నెహ్రూగాంధీ', 'కాంగ్రెస్' ఫోబియాతో సతమతమవుతున్నట్లు కనిపిస్తున్నది. స్వతంత్ర భారత దేశంలో భారత సైన్యం సాంకేతికంగా గెలుపొంది, విదేశీ సైనికులు లొంగుబాటు ప్రదర్శించిన యుద్ధం 1971 మాత్రమే. ఆ ఘనమైన విజయానికి చిహ్నంగా పాక్ సైనికులు మనసైనికుల ముందు లొంగిపోయిన చిత్రాన్ని భారత సైన్యం తన ప్రధాన కార్యాలయంలో గత 50 ఏళ్లుగా ఉంచుతూ వచ్చింది. విదేశీ సైనికాధికారులు ఎవ్వరు వచ్చినా ఈ చిత్రం ముందే మన సైన్యాధిపతులతో భేటీ జరపడం, ఫోటో దిగడం జరుగుతూ వస్తోంది. ఈ చిత్రంలో ఇందిరా గాంధీ లేరు. అయినా దానిని చూడగానే ఆమె సాహసం, వైట్ హౌస్‌కు వెళ్లి 'కొన్ని వేల కిలోమీటర్ల దూరం నుండి వర్ధమాన దేశాలపై ఆధిపత్యం వహించాలి అంటే కుదరదు' అని హెచ్చరించిన ఆమె ధైర్యం ప్రజలకు గుర్తుకు వస్తాయనే భయంతో ఆ ఫోటోను మార్చివేశారు. అగ్రరాజ్యాల ప్రాపకం కోసం అర్రులు చేస్తున్న నేటి పాలకులలో ఓ విధమైన వణుకు వచ్చినట్లుంది. తమ ఘనమైన పాలన ద్వారా ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తుండే ప్రయత్నం చేయకుండా గత పాలకుల గుర్తులు చెరిపివేసే ప్రయత్నాలు గత పదేళ్లుగా పెద్ద ఎత్తున చేస్తూనే ఉన్నారు. తాజాగా గత రెండేళ్లుగా ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వార్షిక సమావేశాలు జరగడంలేదు.జనవరి 3 అంటే దేశంలో ఎక్కడో ఒకచోట సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను ప్రధాన మంత్రిగా ఎవ్వరుంటే వారు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తోంది. అదే విధంగా ముగింపు సమావేశంలో రాష్ట్రపతి ప్రసంగిస్తారు. దేశంలోని కీలక శాస్త్రవేత్తలకు మాత్రమే కాకుండా, అంతర్జాతీయంగా కూడా సైన్స్‌రంగంలో గుర్తింపు పొందిన సమావేశాలు ఇవి. గత ఏడాది అయితే సమావేశాలను జరపడం లేదనే ప్రకటన చేశారు. ఈ సంవత్సరం అటువంటి ప్రకటన కూడా రాలేదు. 'కాంగ్రెస్' అంటే సమూహమని చెప్పొచ్చు. అమెరికాలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఏర్పడే సమూహాన్ని 'కాంగ్రెస్' అనే అంటారు. అయితే నేటి పాలకులకు కాంగ్రెస్ అనగానే అభద్రతాభావం పెల్లుబుకు వస్తున్నట్లు కనిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాలను రాష్ట్రాల్లో కూల్చి వేస్తూ వచ్చారు. ఇప్పుడు కాంగ్రెస్ పేరుతో ఉండే అన్ని రకాల సమావేశాలకు తిలోదకాలిచ్చే ప్రయత్నం చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతుంది. ఇటీవల కాలంలో సైన్స్ కాంగ్రెస్ నిర్వహణకు అంతరాయం కలుగుతుంది. సమావేశాల ప్రధాన అంశాన్ని నిర్ణయించే విషయంలో కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ, సాంకేతిక మంత్రిత్వ శాఖకు, సమావేశాలను నిర్వహించే ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్‌లకు మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈసమావేశాలు జరగడం లేదని తెలుస్తోంది. ఈ సమావేశాలకు ఆర్థిక వనరులను సమకూర్చే కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ తాము సూచించిన అంశాలపైన చర్చించకపోతే నిధులు ఇవ్వమని స్పష్టం చేయడంతో సైన్స్ కాంగ్రెస్ నిర్వహించలేకపోతున్నట్లు తెలుస్తున్నది. సాధారణంగా కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు కేవలం అధికారంలో ఉన్న నేతల ప్రచారానికి పనికివచ్చే అంశాలను సూచించడం, అందుకు శాస్త్రవేత్తలు అంగీకరించకపోవడంతో వివాదం ఏర్పడినట్లు భావించాల్సి వస్తుంది. 1914లో లక్నోలోని కానింగ్ కాలేజ్ ప్రొఫెసర్ పిఎస్ మాక్ మహన్, మద్రాసులోని రెసిడెన్సి కళాశాల ఆచార్యులు జెఎల్ సిమన్సేన్ సంయుక్తంగా చేసిన ఆలోచన తర్వాత కాలంలో ప్రతి ఏటా సైన్స్ కాంగ్రెస్ పేరున శాస్త్రవేత్తల సమ్మేళనం జరగడానికి కారణమైంది. తొలుత కొన్ని విభాగాలతోనే అది మొదలైనా క్రమంగా విస్తరించడం, దానికి తోడుగా స్వాతంత్ర్యోద్యమం కూడా కలవడం వల్ల అది మరింత బలపడింది. 1930 నుంచి ప్రాధాన్యత మరింత స్పష్టంగా పెరుగుతూ వచ్చింది. మరీ ముఖ్యంగా 1937లో జవహర్ లాల్ నెహ్రూ ఈ సమావేశాల్లో పాల్గొని సైన్సు ప్రాధాన్యత ఏమిటో, సమాజ నిర్మాణంలో అది ఎటువంటి పాత్ర పోషించగలదో వివరించిన ప్రసంగానికి చాలా ప్రాధాన్యత ఉంది. 1947 దాకా బ్రిటిష్ వారి ఏలుబడిలో భారతీయ, ఐరోపా శాస్త్రవేత్తల కలయిక వేదికగా కొనసాగుతూ ఉండేడిది. కానీ తర్వాత కాలం లో ఈసమావేశాల్లో చేసిన ప్రతిపాదనల కారణంగానే పర్యావరణం సంబంధించి, సముద్ర వనరుల వినియోగం గురించి ప్రత్యేక దృష్టి సారించిన కారణంగానే తర్వాతి కాలంలో అవి ప్రత్యేక మంత్రిత్వ శాఖలుగా కూడా పరిణమించడం ఓ చరిత్ర. నాలుగు దశాబ్దాల క్రితం విశాఖపట్నంలో జరిగిన సైన్స్ కాంగ్రెస్ సమావేశాల్లో ప్రతి ఏటా ఒక ప్రత్యేక లక్ష్యంతో జరగాలని నిర్ణయం తీసుకోవడంతో దానికి తగ్గట్టుగా జరుగుతున్నాయి. ఇంత ప్రాధాన్యత ఉన్నా విమర్శలు కూడా క్రమంగా పెరుగుతూ వచ్చాయి. గట్టి కృషి కన్నా వట్టి ప్రచార పటాటోపమే ఎక్కువ అని, ఇంకా ఇది ఒక సైన్స్ కుంభమేళా వంటి సమ్మేళనమని కూడా తరచూ వినపడింది.అవినీతి ఆరోపణలు కూడా బాగానే ఉన్నాయి. అంతర్గత సంస్కరణల గురించి పట్టించుకోవడం లేదు. సైన్స్ కాంగ్రెస్ -2017ను నిర్వహించాల్సిన తమిళనాడులోని యూనివర్శిటీలో జరిగిన ఆర్థికపరమైన అవకతవకల కారణంగా అర్థాంతరంగా వేదికను తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి మార్చారు. కరోనా 2021, 2022 లలో సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు జరగలేదు. గత ఏడాది నాగపూర్‌లో సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను ప్రధాని నరేంద్ర మోడీ వర్చ్యువల్‌గా ప్రారంభించారు. జనవరి 2024లో జరిగే సైన్స్ కాంగ్రెస్‌కు ప్రభుత్వం నుండి ఎటువంటి మద్దతు ఉండబోదని కేంద్ర శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ గత సెప్టెంబర్‌లో స్పష్టం చేయడంతో తొలుత సైన్స్ కాంగ్రెస్ వేదికగా నిర్ణయమైనా లక్నో యూనివర్శిటీ వెనకడుగు వేసింది. ఆ తర్వాత ముందుకొచ్చిన లవ్లీ యూనివర్శిటీ సైతం కొద్ది రోజుల ముందే చేతులెత్తేయడంతో మరో వేదిక ఏర్పాటు చేసుకోవడం సాధ్యం కాలేదు. వీలైతే వచ్చే నేల జరిపేందుకు నిర్వహణకు ముందుకు వచ్చే సంస్థలకు విజ్ఞప్తి చేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు అరవింద్ సక్సేనా ప్రకటించారు. ఐదు రోజుల పాటు సైన్స్ కాంగ్రెస్ జరిపే సంస్థలకు కేంద్ర ప్రభుత్వం రూ 5 కోట్లు ఇస్తుంది. సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2015 నుండి భారతీయ అంతర్జాతీయ సైన్స్ ఉత్సవాలను జరుపుతుంది. తమ స్వతంత్ర నిర్వహణను కాపాడుకునేందుకు ప్రభుత్వ జోక్యాన్ని నిరసిస్తూ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ కోర్టు మెట్లు కూడా ఎక్కాల్సి వచ్చింది. ఏదిఏమైనా రాజకీయ వివాదాల సుడిగుండంలో ప్రతిష్ఠాకరమైన ఇండియా సైన్స్ కాంగ్రెస్ సమావేశాలు అంతరించి పోనున్నాయా?

# ఇంటి పేరును విక్టరీగా మార్చుకున్న వీరమాచనేని


వి.మధుసుదనరావు (వీరమాచనేని మధుసూదనరావు) తెలుగు సినిమా ప్రముఖ దర్శకులు.తెలుగు సినీ రంగంలో అర్ధ శతాబ్దం పాటు ఎన్నో చిత్రాలకు దర్శకునిగా పని చేసి, విజయవంతం కావడానికి కృషి సల్పి, విజయం సాధించి, "విక్టరీ" మధుసూదన్ రావుగా పేరు గాంచారు. ప్రజానాట్య మండలి నేపథ్యం నుంచి సినిమా రంగానికి వచ్చిన ఉత్తమ కళా పిపాసి ఆయన. తెలుగు చిత్ర సీమలో మకుటం లేని మహారాజులుగా చెలామణి అయిన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లతో ఎన్నో విజయ వంతమైన చిత్రాలు తీశారు. తరవాతి కాలంలో శోభన్ బాబు, కృష్ణం రాజు, కృష్ణ వంటి హీరోలతో ఎన్నో చిత్రాలను అందించి, సక్సెస్ఫుల్ డైరెక్టర్ గా గుర్తింపు పొందారు.1962 లో సూపర్ స్టార్ కృష్ణని పరిచయం చేస్తూ "పదండి ముందుకు" తీశారు.హీరోలు నాగార్జునను "విక్రం" ద్వారా, జగపతి బాబును "సింహ స్వప్నం" ద్వారా,రమేష్ బాబుని "సమ్రాట్" చిత్రం ద్వారా తెలుగు వెండి తెరకు పరిచయం చేశారు. ప్రముఖ దర్శకులైన కె.రాఘవేంద్ర రావు, కోదండ రామిరెడ్డి, పి.సి.రెడ్డి, శేఖర్, బోయిన సుబ్బారవు, వంశీ, శివ నాగేశ్వరరావు, మున్నగు వారు ఈయన దగ్గర శిష్యరికం చేసినవారే.విక్టరీ" నే యింటి పేరు చేసుకొన్న వి.మధుసూదన రావు గారు 1923 జులై 27 జన్మించి లో కృష్ణా జిల్లాలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. ఆ తరువాత మద్రాసు వెళ్లి ఐ.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు వంటి వారి పరిచయంతో సినీ రంగ ప్రవేశం చేశారు. అయన కె.ఎస్.ప్రకాశరావు వద్ద చలనచిత్రీకరణ పాఠాలు నేర్చుకొని, 1958 లో చదలవాడ కుటుంబరావు నిర్మించిన "సతీ తులసి" పౌరాణిక చిత్రానికి మొదటిసారిగా దర్శకత్వం వహించి, దర్శకుడయ్యారు. కమ్యూనిస్ట్ భావజాలం ఒంట పట్టించుకున్న ఆయనకు తొలి సినిమాగా 'సతీ తులసి' పౌరాణిక సినిమా దర్శకత్వ అవకాశం రావడం యాదృచ్ఛికమే అయినా, చిత్తశుద్ధితో, వృత్తి నిబద్ధతతో కృషి చేసి, విజయం సాధించడం



విశేషం. ఆయన తీసిన ప్రతీ భక్తి రస ప్రధాన పౌరాణిక చిత్రాలు ఘనవిజయం సాధించడం ఆయన అంకితభావానికి నిదర్శనం. ఆ తరువాత వి.బి.రాజేంద్ర గారి "జగపతి" వారి "అన్నపూర్ణ" సినిమాకు దర్శకత్వం వహించగా అది 100 రోజులు నడిచి విజయవంత మయింది. ఒక దశలో జగపతి సంస్థకు మధుసూదనరావు గారే రెగ్యులర్ దర్శకుడు. మద్రాసు నుండి హైదరాబాద్ వచ్చి మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ స్థాపించి ఎంతో మందిని నటులుగా తీర్చి దిద్దారు. 1964 లో తనతో పాటు ప్రజా నాట్య మండలిలో పనిచేసిన సరోజినిని ఆదర్శాలకు కట్టుబడి వివాహం చేసుకున్నారు. ఆమె తరువాత పూర్తిగా మహిళలతో సినిమా తీసి గిన్నిస్ రికార్డుకి ఎక్కారు. తెలుగు చలన చిత్ర సీమలో 50 సంవత్సరాలుగా కొనసాగుతూ నాలుగు భాషలలో కలిపి 71 చిత్రాలకు దర్శకత్వం వహించి "వీరమాచనేని"కి బదులు "విక్టరీ" నే ఇంటి పేరుగా చేసుకున్నారు. రక్తసంబంధం, ఆరాధన, ఆత్మబలం, గుడిగంటలు, మంచి కుటుంబం, లక్ష్మీ నివాసం, కళ్యాణ మంటపం, మంచి రోజులు వచ్చాయి, కృష్ణవేణి, జేబుదొంగ, చక్రధారి, ఎదురీత, విచిత్ర జీవితం, అంగడిబొమ్మ, మల్లెపూవు, శివమెత్తిన సత్యం, సంసారం, సంతానం, విక్రమ్, సామ్రాట్ , ప్రాణ స్నేహితులు, ఆత్మకథ, సింహస్వప్నం, పాపే మా ప్రాణం లాంటి 23 సినిమాలు రీమేక్ చేయగా, అన్ని విజయ వంతం కావడం గమనార్హం. నవలలని సినిమాలుగా మలిచి ప్రజాదరణ పొందడంలో అందెవేసిన చేయిగా ఖ్యాతిని ఆర్జించారు. సతీ తులసి (1959), వీరాభిమన్యు (1965), ట్యాక్సీ రాముడు (1961), ఆరాధన (1962), పదండి ముందుకు (1962), రక్త సంబంధం (1962), లక్షాధికారి (1963), ఆత్మ బలం (1964), అంతస్థులు (1965), గుడి గంటలు (1965), మంచి కుటుంబం (1965), ఆస్తి పాస్తులు (1966), డ్రైవర్ ఆనంద్ (1966), జమీందార్ (1966), లక్ష్మీ నివాసం (1968), అదృష్ట వంతులు (1968), ఆత్మీయులు (1969), మనుషులు మారాలి (1969), లవ్ కుశ్ (హింది), దేవి (1970), సమాజ్ కొ బదల్ డాలో (1970)), కళ్యాణ మండపం (1971), మంచి రోజు లొస్తాయి (1972), కన్న కొడుకు (1973), భక్త తుకారాం (1973), కృష్ణవేణి (1974), ప్రేమలు పెళ్ళిళ్ళు (1974), జేబు దొంగ (1975), చక్రధారి (1977), ఎదురీత (1977), ఈ తరం మనిషి (1977), అంగడి బొమ్మ (1978), మల్లెపూవు (1978), జూదగాడు (1979), శివమెత్తిన సత్యం (1979), ఛండీ ప్రియ (1980), జీవిత రథం (1981), పులి బిడ్డ (1981), బంగారు కానుక (1982), విక్రమ్ (1986), సామ్రాట్ (1987), కృష్ణగారి అబ్బాయి (1989) తదితర చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన తన 95వ ఏట, 2012 జనవరి 11న అనారోగ్యంతో మరణించారు.

# శాస్త్రి మృతిపై తీరని సందేహాలు

భారత దేశ మలి ప్రధాని, స్వాతంత్ర్యోద్యమం లో ప్రముఖ పాత్రధారి, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు, జై జవాన్ జై కిసాన్ నినాదంతో ప్రజల అభిమానాన్ని చూరగొన్న లాల్ బహదూర్ శాస్త్రి మరణంపై సందేహాలు తీరనే లేదు. తాష్కెంట్లో అతను గుండెపోటుతో మరణించినట్లు చెప్పబడినా, అది ప్రణాళికా బద్ధమైన హత్యగా చర్చకు తెర లేపింది. 1965 ఆగస్టులో, పాకిస్తాన్ తన సేనలను ప్రయోగించి జమ్మూ కాశ్మీరులోని కచ్ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది. తద్వారా జమ్ము కాష్మీరులోని ప్రజలు ఉద్యమించి, భారతదేశం నుండి విడిపోతారని ఆశించింది. పాకిస్తాన్ ఆక్రమణ గురించి తెలుసుకున్న లాల్ బహదూర్ శాస్త్రి వెంటనే త్రివిధ దళాలకు నియంత్రణ రేఖను దాటి లాహోరును ఆక్రమించు కోవడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. భారత సైన్యం విజయానికి చేరువలో ఉండగా శాస్త్రి పై అమెరికా తీవ్ర ఒత్తిళ్లు తెచ్చింది. 1965 యుద్ధం తీవ్రస్థాయికి చేరిన సమయంలో పాకిస్థాన్- అమెరికా, భారత్- అమెరికా మధ్య జరిగిన పలు దౌత్య కార్యక్రమాలు జరిగాయి. యుద్ధంలో పాక్ ఓటమి దశకు చేరిన సమయంలో నాటి పాక్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టోలను పాక్‌లో అమెరికా రాయబారి వాల్టర్ ప్యాట్రిక్ మెక్‌కోటే కలిసి యుద్ధ విరమణకోసం చర్చలు జరిపారు. ఈ దశలో ఐక్యరాజ్య సమితి పాక్‌తో విరమణ ఒప్పందాన్ని ప్రతిపాదించింది. ఈ దశలో ఒప్పందానికి అంగీకరించే విధంగా శాస్త్రిపై తాష్కెంట్‌లో తీవ్ర ఒత్తిళ్లు వచ్చాయన్న ఆరోపణలు ఉన్నాయి. 1965 లో పాకిస్తాన్తో కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత, శాస్త్రి, అయుబ్ ఖాన్ తాష్కెంట్ లో జరిగిన ఒక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. 1966 జనవరి 10న ఒప్పందాలపై సంతకాలు చేసిన మర్నాడే జనవరి 11న ఆయన హృద్రోగంతో అక్కడే మృతి చెందాడు. ఓ దేశాధినేత అదీ మరో దేశానికి అతిథిగా ఒప్పందాలపై సంతకాలు చేసేందుకు వెళ్ళి అక్కడే అసహజ, అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం చరిత్రలో అంతకు ముందెప్పుడూ లేదు. ఈ మరణం హృద్రోగం వల్ల సంభవించిందని సోవియట్ ప్రభుత్వం ప్రకటించింది. భారత ప్రభుత్వం దీన్నే ధ్రువీకరించింది. అనుమానాలు వ్యక్తం అయినా శాస్త్రి భౌతిక ఖాయానికి పోస్టుమార్టం నిర్వహించ లేదు. అంతకు ముందెప్పుడూ శాస్త్రికి ఎలాంటి అనారోగ్యం లేదు. విషప్రయోగం వల్లే శాస్త్రి మరణించారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. శాస్త్రి ఆఖరుగా ఆయన కుమార్తె సుమన్‌తో మాట్లాడాడు. పాలుతాగి పడుకుంటానని చెప్పాడు. ఈలోగా ఫోన్‌లైన్ డిస్కనెక్ట్ అయింది. తర్వాత దాదాపు పదిహేను నిమిషాలకు పైగా సుమన్ లైన్ కోసం ప్రయత్నించింది. ఆ తర్వాత లైన్ దొరికింది కానీ శాస్త్రి ఎత్తలేదు. సోవియట్‌కు చెందిన ఓ అధికారి ఫోన్ ఎత్తాడు. మీ తండ్రిగారు ఇప్పుడే మరణించారని సుమన్‌కు చెప్పాడు. అంతవరకు ఎలాంటి అరోగ్యకర ఇబ్బందుల్లేని వ్యక్తి 15 నిమిషాల్లో మృతి చెందినట్లు చెప్పాదంపై సందేహాలు ఇప్పటికీ వెంటాడుతూనే ఉన్నాయి. శాస్త్రి వెంట ఆయన వ్యక్తిగత వైద్యుడు ఆర్ఎన్ చుగ్ కూడా తాష్కంట్ వెళ్ళాడు. అతనూ పక్కగదిలోనే ఉన్నా, కనీసం శాస్త్రికి గుండెపోటు వచ్చిందన్న విషయాన్ని ఆయనకు కూడా సోవియట్ అధికారులు వెల్లడించలేదు. మరణించిన తర్వాతే ఆ విషయాన్ని చెప్పారు. భారత్‌కు తెచ్చిన శాస్త్రి భౌతిక కాయం నీలంరంగులోకి మారి ఉంది. శరీరంపై కొన్ని



గాట్లు కూడా గమనించినట్లు ఆయన భార్య లలితాశాస్త్రి గుర్తించారు. శాస్త్రి విష ప్రయోగం వల్ల మరణించాడని ఆయన భార్య లలితా శాస్త్రి ఆరోపించింది. 1978 లో క్రాంత్ ఎం.ఎల్.వెర్మా హిందీలో "లలితా కె ఆంసు" పేరుతో పుస్తకాన్ని రాసి ప్రచురించాడు. ఈ పుస్తకంలో శాస్త్రి మరణం గురించి విషాద కథ లలిత శాస్త్రిచే వ్యాఖ్యానించ బడింది. ఆయన మరణం చుట్టూ ఇప్పటికీ సందేహాలు ఉన్నాయి. ఆయన కుమారుడు సునీల్ శాస్త్రి,

తండ్రి మరణానికి వెనుక ఉన్న మర్మాన్ని తెలియ చేయ వలసినదిగా ప్రభుత్వాన్ని కోరాడు. 1966 లో ఆయన మరణం తరువాత భారత దేశానికి తీసుకువచ్చిన భౌతిక కాయంపై నీలం రంగు మచ్చలు, కొన్ని గాట్లు ఉన్నట్లు అనుమానాలను వ్యక్త పరిచాడు. పోస్టు మార్టం చేయ బడనప్పటికీ శరీరంపై గాట్లు ఏర్పడానికి కారణాన్ని గూర్చి అడిగాడు. శాస్త్రి మనవడు సంజయ్... తమ తాతకు తాష్కెంట్‌లో హొటల్ బుక్ చేయాలనుకుని, ఆయనకు సోవియట్ ప్రభుత్వం ఒక కాటేజ్ కేటాయించిందని, అందులో టెలీప్రింటర్, టెలిఫోన్ కూడా లేవని పేర్కొన్నారు. మృతదేహం దిల్లీకి వచ్చినప్పుడు చూస్తే ఆయన నోరు, ముక్కు నుంచి రక్తం కారడం కనిపించిందని, ఆయన ఒంటిపై గాట్లు ఉన్నాయని, అమ్మమ్మ నెయ్యిలో ఆయన చేతులను ముంచిం పెదాలకు నెయ్యి పూస్తే నెయ్యి నీలిరంగులో కనిపించిందని, ఆయన వ్యక్తిగత డైరీ, ఆయన రోజువారి కార్యక్రమాలను రాసుకొనే యాక్షన్ ప్లాన్ పుస్తకం కనిపించలేదని సంజయ్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. 1977లో శాస్త్రి మరణంపై దర్యాప్తుకు ఓ కమిటీని నియమించారు. ఈ కమిటీ ముందు వాంగ్మూలం ఇచ్చేందుకు డాక్టర్ చుగ్ బయలు దేరాడు. కారులో ఢిల్లీ వైపు ప్రయాణిస్తుండగా ఎదురుగా ఓ లారీ వచ్చి ఢీ కొనగా, చుగ్ అక్కడి కక్కడే మరణించాడు. అలాగే శాస్త్రి వ్యక్తిగత సేవకుడు రామ్‌నాథ్ కూడా ఆయనతో పాటు తాష్కంట్ వెళ్ళాడు. మృతదేహం వెంటే ఆయనా తిరిగొచ్చాడు. ఆయనను కూడా కమిటీ సాక్షిగా పరిగణించింది. వాంగ్మూలం నమోదుకు పిల్చింది. మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లోని తన నివాసం నుంచి ఆయన ఒక్కడుగు బయట కేయగానే ఎదురుగా ఓ వాహనం వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామ్‌నాథ్ రెండుకాళ్ళూ నుజ్జునుజ్జు అయ్యాయి. తలకు బలమైన గాయాలయ్యాయి. ఆయన గతాన్ని మర్చిపోయాడు. తాష్కెంట్ ఒప్పందం గూర్చి శాస్త్రి రష్యా వెళ్ళిన తరువాత పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నుండి పాకిస్థాన్ భవిష్యత్తులో భారత్ పై బలగాలను ఎప్పుడూ ప్రయోగించ రాదనే వాగ్దానాన్ని కోరాడు. కానీ చర్చలు కొనసాగలేదు. తరువాత రోజు శాస్త్రి మరణించాడు. భారత ప్రభుత్వం ఆయన మరణం గురించి ఎటువంటి సమాచారం అందించలేదు. భారత దేశంలో ఈ కుట్ర జరిగే సాధ్యాసాధ్యాలను "అవుట్ లుక్ మ్యాగజైన్" ప్రచురించింది. 2009లో దక్షిణాసియాపై సిఐఎ దృష్టి పేరిట అనుజ్‌ధార్ అనే రచయిత పుస్తకం రాసేందుకు ఉపక్రమించాడు. ఇందుకోసం శాస్త్రి మరణానికి సంబంధించిన పత్రాలు కావాలంటూ సమాచార హక్కు చట్టం క్రింద భారత ప్రధాని కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నాడు. వీటి జారీకి పిఎమ్ఓ నిరాకరించింది. పైగా ఈ పత్రాల జారీ భారత సార్వభౌమత్వానికి, అంతర్గత భద్రతకు, ఆర్థిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని పేర్కొన్నారు. సిఐఎ ప్రమేయాన్ని కూడా తక్కువగా అంచనా వేయలేం. పైగా ఆ సమయంలో సిఐఎలో డైరెక్టర్ ఆఫ్ ప్లాన్స్‌గా ఉన్న రోబర్ట్ క్రోలీ అమెరికాకు చెందిన గ్రెగరీడగ్లస్ అనే జర్నలిస్ట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ శాస్త్రితో పాటు భారత అణు పితామహుడు డాక్టర్ హొమీబాబా మరణాలకు సిఐఎ ప్రణాళికలు రచించి అమలు చేసిందని వెల్లడించారు. అయితే తన మరణానంతరమే ఈ ఇంటర్వ్యూను ప్రచురించాలని ఆయన డగ్లస్‌ను కోరాడు. శాస్త్రి, హొమీబాబా మరణాలు ఒకే నెలలో జరిగాయి. రెండింటికి మధ్య రెండు వారాల వ్యవధే ఉంది. పైగా ఈ రెండు దేశానికి వెలుపలే చోటు చేసుకున్నాయి. 60వ దశకంలో అమెరికాకు సహకరించని వివిధ దేశాల నేతల్ని హతమార్చడం సిఐఎ పనిగా పెట్టుకుంది. దీనిపై కేంద్రం రాజ్‌నారాయణ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యయనం నివేదిక ఇప్పటివరకు వెలుగు చూడలేదు. ఆఖరికి ఇది భారత పార్లమెంట్ లైబ్రరీలో కూడా అందుబాటులో లేదు.

# సంక్రాంతి కి చంద్రన్న కానుక ఇవ్వాలనీ గుంతకల్ ఎమ్మార్వో రమాదేవికి వినతి

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** సంక్రాంతికి చంద్రన్న కానుక ఇవ్వాలని ,రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని గుంతకల్లు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కూటమి తమ ఎన్నికల హామీలో భాగంగా ప్రతి పండుగకు చంద్రన్న కానుక ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ముఖ్యమైన సంక్రాంతి పండుగకు కానుక ఇవ్వకపోవడం ప్రజలను మోసగించిన వారు అవుతారని ఇప్పటికే ఉగాది ,రంజాన్, క్రిస్మస్ పండుగలకు చంద్రన్న కానుక ఇవ్వలేదని ఇప్పుడు సంక్రాంతి పండుగకు కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రేషన్ స్టోర్ లలో నిత్యావసర సరుకులు అందించడంలో విఫలమైనదని తెలిపారు. ఇస్తున్న బియ్యం , కంది బ్యాళ్ళు, చక్కెర కూడా పేదలకు సక్రమంగా పంపిణీ చేయడం లేదని విమర్శించారు. అర్హులైన పేదలకు అందాల్సిన బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయడం లో ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా విఫలమైనదని విమర్శించారు. స్టోర్ ల ద్వారా బియ్యాన్ని ఇస్తున్నామని చెప్పిన స్టోర్ డీలర్లు బియ్యాన్ని మహిళలు స్టోర్ ల దగ్గరికి పోయి ఎప్పుడు బియ్యం వేస్తారో ఎప్పుడు లేదో తెలియని పరిస్థితి ఉన్నదని తెలిపారు అధికారులకు ప్రజా ప్రతినిధులకు స్టోర్ల సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్, కసాపురం రమేష్, సురేంద్ర,



పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, శాషా, ఖాదర్, ప్రసాద్, మక్బుల్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు

# ఒక్కొక్క కుటుంబానికి "కోటి రూపాయలు "ఎక్సగ్రెస్షన్ ఇవ్వాలి, ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి,

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ పట్టణంలో తిలక్ నగర్ లో ఉన్న కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు. %వీ%. మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా నాయకులు. గాలి మల్లికార్జున. షేక్ అలమ్ నవాజ్ కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గం .సమన్వయకర్త. చిప్పగిరి లక్ష్మీనారాయణ. వై.వి. రహమతుల్లా. ఫిరోజ్ ఖాన్. మైనార్టీ పట్టణ అధ్యక్షులు నబి రసూల్. పట్టణ మహిళ అధ్యక్షురాలు. ఎం. సువర్ణ, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం లో నాయకులు మాట్లాడుతూ. తిరుపతిలో వైకుంఠం ద్వారా దర్శనం టికెట్ జారి కేంద్రాల వద్ద తొక్కిస్లాటలో. శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు మృతి చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ తరపున. రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని. కోరుకుంటూ అలాగే గాయపడిన వ్యక్తులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ.ప్రపంచ దేశానికి ఆరాధ్య దేవుడు ఏడుకొండల స్వామి దగ్గర ఆరుగురు మృతి చెందడం అక్కడున్న కొంతమందికి గాయాలు కావడం.భక్తుల ప్రాణాలు పోవడానికి గాయాలు కావడానికి.తిరుమల దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం .ఈ బాధ్యత వహించాలి. భక్తులు వైకుంఠ ఏకాదశి కి తిరుమల అధికారులు పది రోజుల నుండి ప్రచారం చేయడంతో మరి విపరీతంగా భక్తులు రావడం. తొక్కిసలాట జరగడానికి కార కొలయ్యారు, మీరు భక్తులను ఆహ్వానించి మృతి చెందేలా చేశారు. కాబట్టి మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.. అక్కడ గాయపడిన భక్తులకు మెరుగైన ఆరోగ్యచికిత్స అందించి



వారికి ఒక్కొక్కరికి 25 లక్షల రూపాయలు అందించి ఆ కుటుంబాలను మీరే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ. మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ. నిర్లక్ష్యం వహించిన తిరుమల దేవస్థానం, మరియు రాష్ట్రప్రభుత్వ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి. భక్తుల ప్రాణాలతో చలగాటం ఆడటం మంచిది కాదని. ఇలాంటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాము.ఈ సమావేశంలో.. నరసన్న. రామచంద్ర. తాయిదాస్. మస్తాన్. శ్రీనివాసులు. కిష్టప్ప. మంజునాథ్. వినోద్ కుమార్. రాంబాబు. పాల్గొన్నారు.

## జూద క్రీడలు ఆడితే కఠిన చర్యలు - ఎస్పి

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్**




సంక్రాంతి పురస్కరించుకొని ఎవరైనా కోడిపందేలు పేకాట మట్కా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ హెచ్చరించారు శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు కోడిపందేలు పేకాట ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు జూదం మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారని పేర్కొన్నారు కనుక జిల్లాలో కోడిపందేలు జూదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు గతంలో కోడిపందాలు పేకాట మట్కా నిర్వహించిన ప్రదేశాలపై నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా పందేలు నిర్వహణకు స్థలాలు భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదే విధంగా సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు విహారయాత్రలకు తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు సమాచారం అందించిన వారి గృహాల పై నిరంతర పోలీస్ నిఘా ఉంచడంతో పాటు ఆ ప్రాంతంలో పోలీస్ గస్తీ పెంచడం జరుగుతుందన్నారు గస్తీ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది తరచు ఆ గృహాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు ఇంటిలో బంగారం వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని ఎస్పీ సూచించారు దొంగతనాలను అరికట్టుటలో అవాంఛనీయ ఘటనలు నివారించడంలో కోడిపందేలు పేకాట ఇతర జూద క్రీడలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి లేద డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలని చెప్పారు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు

## పామిడి పట్టణంలోని తగ్గుదేవాలయంలో వెలిసిన శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీ నారాయణ స్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. అభిషేక అర్చనల అనంతరం మూలవిరాట్ స్వామి వారిని గంధం తో అలంకరించారు. వివిధ పుష్ప మాలలతో అలంకరించారు. విష్ణు సహస్ర నామ పారాయణం గవించారు.శ్రీదేవి, భూదేవి సహిత స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుఘంద పుష్పలతో అలంకరించి ప్రాకరోత్సవం గావించి ఉత్తర ద్వార ప్రవేశం కల్పించారు తీర్థ ప్రసాదాలు అందించారు.దేవాలయాన్ని పూల మాలల తో కనుల పండువ గా అలంకరించారు. స్వామి దర్శనార్థం క్యూ లైన్ల లో భక్తులు వచ్చారు. పామిడి సి ఐ యుగంధర్, యం పి డి ఓ తేజోష్ణ, పంచాయతి కార్యదర్శి గోపాల్, ఆలయ చైర్మన్ కె. సాయి ప్రకాష్, టి డి పి నాయకులు శ్రీనివాస రెడ్డి, ప్రభాకర చౌదరి, ఆలయాల సేవకుడు కె. నారాయణ మూర్తి, విష్ణు సహస్ర నామ పారాయణ సంఘం సభ్యులు పాల్గొన్నారు. అర్చకులు విశ్వనాథ శర్మ వేద మంత్రాల తో పూజలు చేశారు

## ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు






**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** పామిడి పట్టణం నందు గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంగరంగవైభవంగా నిర్వహించారు.నేటి ఆధునిక సమాజంలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అంతరించిపోతున్న తరుణం లో విద్యార్థులకు వాటి విలువ తెలిపే క్రమంలో పాఠశాల కరాస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి ఈ సంక్రాంతి పండుగను మూడు రోజులు (భోగి, సంక్రాంతి, కనుమ) దృశ్యాలను కళ్ళకు కట్టినట్లు ప్రత్యేక శకటాలను రూపొందించారు.అలాగే పిల్లల వేషధారణాలు,భోగి మంటల చుట్టూ టీచర్స్ మరియు విద్యార్థుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థిని లకు కరాస్పాండెంట్ ఆర్.అనురాధ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ సుంకన్న బహుమతులను అందజేశారు.

## వైకుంఠ ఏకాదశి శ్రీ బోలికొండ రంగనాథ స్వామి ని ప్రత్యేక పూజలు చేయించారు నారాయణ కుటుంబం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొండపాడు గ్రామంలో కొలువైన శ్రీ బోలికొండ రంగనాథ స్వామి వారిని గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్ముమనూరు నారాయణ కుటుంబం సమేతంగా శ్రీ బోలికొండ రంగనాథ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తొండపాడు గ్రామస్తులు మరియు చికెన్ సీన చిన్న రెడ్డి యాదవ్ మద్దిలేటి ప్రకాష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులుకు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు...

## నూతన పశువుల షెడ్ల లను గుత్తి ఎంపీడీవో ప్రభాకర్ నారాయణ రిబ్బన్ కటింగ్ చేశారు





**ప్రజా జ్యోతి రిపోర్టర్ గుత్తి కృష్ణ** గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్ముమనూరు నారాయణ గుత్తి మండలం శ్రీపురం గ్రామంలో రెండు నూతన పశువుల షెడ్ లను గుత్తి ఎంపీడీవో ప్రభాకర్ గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం శ్రీపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త జయరాముడు అనే వ్యక్తి గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు ఈ విషయం తెలుసుకున్న గుమ్మనూరు నారాయణ వారిని పరామర్శించి శ్రీపురం సర్పంచ్ లింగమయ్య మరియు గుమ్మనూరు నారాయణ ఇద్దరు కలిసి వైద్య ఖర్చులకు జయరాముడు కి 10.000వేల రూపాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీపురం గ్రామస్తులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలు జనసేన సైనికులు పాల్గొన్నారు...

## శ్రీ మహావిష్ణువు వైకుంఠ ఏకాదశి పర్వదిన ఉత్సవం



**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ధనుర్మాసంలో శ్రీ మహావిష్ణువు యోగ ముద్ర నుంచి మేలుకొనే పర్వదినం శ్రీ వైకుంఠ ఏకాదశి ఈ పర్వదినమున పామిడి మండల ప్రజా నాయకులకి ప్రజా ప్రతినిధులకి అధికారులకి మీడియా ప్రతినిధులకి పామిడి ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని కోరుకుంటున్న పామిడి మండల చైర్మన్ హ్యూమన్ రైట్స్ సుబ్రహ్మణ్యం ఆచారి

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహోత్సవం.





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి మహా వైభవం కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహా వైభవంగా విద్యుత్ కాంతులతో పూలలంకరణతో హైదరాబాద్ దీక్షిత్ సుబ్రహ్మణ్యం భక్తిగానులహరి ప్రవచనాలు సాంస్కృత కార్యక్రమాలలోకనుల పండుగగా భక్తులకు వీనుల విందుగా రాత్రి 12 గం నుండి ఉ 5 వరకు సకల దేవాను దేవతలు స్వామి అమ్మవారిని దర్శించు మోక్ష ద్వారం మహా వైభవంగా అర్చకుల పూజలతో భజన బృందాల సభ్యులు భక్తుల హరినామ కీర్తనల తో ద్వారం తెరవబడినది ఉదయం భక్తులకు గడప దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది ఉదయం 5:30 నుండి భక్తుల ఉత్తర ద్వారా దర్శనం ఏడు నాగుల పడగలతో కలియుగ దైవం మహావిష్ణువు మహాలక్ష్మి కొలువైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య దర్శనం వేలాది మంది భక్తులు విఐపి రాజకీయ నాయకులు అధికారులు ప్రజలకు వైభవంగా స్వామి అమ్మవారి దర్శన భాగ్యం కలగడం వచ్చిన ప్రతి భక్తులు ఇలాంటి స్వామి అమ్మవార్ల విగ్రహాలు ఎక్కడ చూడలేదని ఆనందాని సంతోషాన్ని మా జన్మ



ధన్యమంటూ మాకు మీ నుండి ఇంతటి భాగ్యం కలిగిందంటూ మీరు నిత్య చిరంజీవులుగా తలారి శకుంతలమ్మ పరశు రాముడు దంపతులు ఉంటారని పెద్దలు దీవెనలు ఇస్తూ ఆలయ అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషం అన్నారు విగ్రహ ప్రతిష్ట పది నెలల కాలంలోనే ఎంత అపురూపంగా దేవాలయం వెలగొందుతుంది అంటే నిజంగా సాక్షాత్తు శ్రీ లక్ష్మీనారాయణ కొనవైన స్థానం కావున నిత్య అన్న ప్రసాద వితరణ కానీ ఆలయంలో పూజలు కానీ భక్తులు అనుకున్న కోరికలన్నీ నెరవేరుచున్నాయి అంటే కానీ ఇదంతా భగవంతుని నిజ స్వరూపమే అన్నారు ఈరోజు వేలాది మంది భక్తులు ప్రజలు స్వామివారి దేవస్థానం పోవచ్చు స్వామివారి దర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందినందుకు వారికి గరుడ సేవ సత్య జనార్ధన్ మంజు వారి మిత్రబృందానికి లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శంకరప్ప మురారి ట్రస్ట్ సభ్యులు మహిళలు అన్నప్రసాద వితరణ సేవాసమితి కమిటీ సభ్యులకు ముక్కోటి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ బాగుండాలి అది చూసి మనమానందించాలి అన్నారు ఎమ్మెల్యే తమ్ముడు నారాయణస్వామి.మస్తానప్ప కృపాకర్. కృష్ణారెడ్డి, బండారు ఆనంద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీ

**బాపట్ల జిల్లా ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలతో పేదరిక నిర్మూలన లక్ష్యంతో దారిద్ర్య రేఖ దిగువన ఉండే కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి జిల్లా అధికారులు కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు లోక్ సభ పానెల్ స్పీకర్ హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు స్థానిక కలెక్టరేట్ లో దిశ చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది 15 శాఖలలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న 44 పథకాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు స్వర్ణాంధ్రప్రదేశ్-2047 డాక్యుమెంటరీని పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కలిసి జిల్లాలో విడుదల చేశారు పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటికి రావడం సంతోషంగా జీవించే అవకాశాలు కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని పార్లమెంట్ సభ్యులు పునరుద్ఘాటించారు పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో సమర్ధంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో 67 పథకాలు నడుస్తున్నాయని చెప్పారు ప్రకాశం బ్యారేజీ వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి జిల్లాలోని 18 మండలాలకు తాగునీరు అందిస్తున్నామని తెలిపారు ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని 2.66 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేశామని పేర్కొన్నారు ప్రత్యేక డ్రైవ్ ద్వారా 1,649 ఎస్టి కుటుంబాలకు రెండు నెలలలో జాబ్ కార్డులు ఇచ్చామన్నారు. 100 పడకలతో సామాజిక వైద్యశాల మంజూరు కొరకు కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అద్దంకిలో 50 పడకల సామాజిక వైద్యశాల, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి కృషి చేస్తున్నామని చెప్పారు మహిళలను లక్షాధికారులను చేసే పథకంపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించి ముద్రా రుణాలు విరివిగా ఇవ్వాలని తెలిపారు జిల్లాలోని 1.90 లక్షల






మంది రైతులకు ఫసల్ బీమా వర్తింపజేయాలని తెలియజేశారు

**జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి**

కేంద్రం నిధులతో అమలయ్యే పథకాలు ప్రజలకు వర్తించేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు పేదరిక కుటుంబాలు ఉండరాదని ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు వాటిని నిరుపేదలు సద్వినియోగం చేసుకుని దారిద్ర్య రేఖ దిగువ నుంచి బయటకు వచ్చేంతవరకు మీ తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ ప్రకాశం జిల్లా జడ్పీ సీఈవో చిరంజీవి గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి చంద్రన్న కానుకలు

# పంపిణీ చేయాలని తాసిల్దార్ కు సిపిఎం నాయకులు వినతి

**గుంతకల్లు జనవరి 10 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతికి చంద్రన్న కానుక ఇవ్వాలని, అలాగే చౌక ధాన్యపు డిపోలో రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని శుక్రవారం సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కూటమి తమ ఎన్నికల హామీలో భాగంగా ప్రతి పండుగకు చంద్రన్న కానుక ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా ముఖ్యమైన సంక్రాంతి పండుగకు కానుక ఇవ్వకపోవడం ప్రజలను మోసగించిన వారు అవుతారని,ఇప్పటికే ఉగాది,రంజాన్,క్రిస్మస్ పండుగలకు చంద్రన్న కానుక ఇవ్వలేదని ఇప్పుడు సంక్రాంతి పండుగకు కూడా ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు రేషన్ స్టోర్ లలో నిత్యావసర సరుకులు అందించడంలో విఫలమైనద ని తెలిపారు.ఇస్తున్న బియ్యం,కంది బ్యాళ్లు, చక్కెర కూడా పేదలకు సక్రమంగా పంపిణీ చేయడం లేదని విమర్శించారు. అర్హులైన పేదలకు అందాల్సి న బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయడంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తిగా విఫలమైనదని విమర్శించా రు.స్టోర్ ల ద్వారా బియ్యాన్ని ఇస్తున్నామని చెప్పిన స్టోర్ డీలర్లు బియ్యాన్ని ఒక రోజు రెండు రోజులు మాత్రమే వేస్తున్నారని విమర్శించారు. దూర ప్రాంతాల నుండి ముసలివారు,మహిళలు స్టోర్ ల దగ్గరికి పోయి ఎప్పుడు బియ్యం వేస్తారో ఎప్పుడు లేదో తెలియని పరిస్థితి ఉన్నదని తెలిపారు.అధికారు లకు ప్రజా ప్రతినిధులకు స్టోర్ల సమస్యను పరిష్కరించడం లో పూర్తిగా విఫలమైనారని తెలిపారు.స్టోర్ లో బియ్యం ఎప్పుడు వేస్తారా అని ప్రజలు ఎదురు చూడడం సరిపోయిం దని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు జగ్గిలి రమేష్,కసాపురం రమేష్,సురేంద్ర,పట్టణ కమిటీ సభ్యులు రాము నాయక్, శాషా,ఖాదర్,ప్రసాద్, మక్బుల్,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎస్కేపి ప్రభుత్వ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు





**గుంతకల్లు జనవరి 10 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థుల కోలాహలం, సందడి మధ్య ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఎ.లక్ష్మయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.విద్యార్థులు మరియు అధ్యాపకులు ఈ సంబరాలకు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై మన రాష్ట్ర సాంప్రదాయ ఉట్టిపడేలా విద్యార్థులకు అనేక పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు మాట్లాడుతూ, విద్యార్థులకు మన తెలుగు జాతి సాంప్రదాయాన్ని తెలిసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,విద్యార్థులు తప్పనిసరిగా మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకొని వాటి అనుగుణంగా జీవితాన్ని కొనసాగించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్ నారాయణ కామర్స్ విభాగం అధిపతి డాక్టర్ పి జనార్దన్ శాస్త్రి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం ఓబులేషు మరియు బోధన, బోధనతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు గుంతకల్ మున్సిపల్ కమిషనర్ నేడు వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాజేంద్రనగర్ నందు వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆలయ సిబ్బందితో శానిటేషన్ ఆక్టివిటీస్ ను అడిగి తెలుసుకుంనారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల పురపాలక సంఘము నందు 2024 - 25వ ఆర్థిక సం నకు బి సి కాపు రెడ్డి కమ్మ, బ్రాహ్మణ, క్షత్రియ ఆర్యావైశ్యా ఇ.బి.సి మరియు మైనారిటీ కులముల వారికి సంబంధించి సంబంధిత కార్పోరేషన్ల ద్వారా సబ్సిడి ఋణములు మంజూరు కొరకు ధరఖాస్తు చేసుకొనుటకు తేది.17.01.2025 తేదిలోపు సంబంధిత సచివాలయముల యందు గానీ ఈ-సేవా సెంటర్ నందు గానీ అర్హులైన అభ్యర్థులు అందరూ వారి పేర్లను %ఖుజూశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్లైన్ నందు నమోదు చేసుకొనవలసినదిగా పురపాలక సంఘ కమిషనర్ తెలియజేశారు

## తొక్కిసలాట వెనుక అనుమానాలు

**తిరుపతి :** తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. నిజంగా ఇది దురుదృష్టకరమే. కానీ ఇందులో గత ప్రభుత్వం నిర్వాకం కారణం కూడా ఉందన్నది వాస్తవం. గతంలో ఎన్నడూ లేని విధంగా 2019 నుంచి 2024 మధ్య కాలంలోనే తిరుమలలో ఈ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. గతంలో వైకుంఠ ఏకాదశికి ఒకరోజు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం ఉండేది. అదీ కాకుంటే మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ దర్శనాలు కొనసాగేవి. భక్తుల రద్దీని బట్టి వైకుంఠ ద్వార దర్శనాన్ని పొడిగించేవారు. కానీ గత ప్రభుత్వం దీనిని పూర్తిగా మార్చివేసింది. వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల భక్తులకు సౌకర్యం కల్పించడం మాట దేముడెరుగు కానీ.. టీటీడీ ఆదాయాన్ని పొందడానికేనన్నది వాస్తవం. ఎంత మంది భక్తులు వస్తే అంత హుండీ నిండుతుందన్న కారణంతోనే అత్యాశతో గత ప్రభుత్వం ఈ ఆనవాయితీని తొలిసారిగా ప్రారంభించింది. తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిని కంటిన్యూ చేసింది. దీంతో పాటు గత ప్రభుత్వం వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్లను తిరుపతిలో ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించింది. అసలు తిరుమలలో శ్రీవెకంటేశ్వరస్వామి కొలువై ఉంటే తిరుపతిలో టిక్కెట్లను ఎందుకు విక్రయిస్తున్నారన్నది ఆ వెంకటేశ్వరస్వామికే ఎరుక. ఈ సంప్రదాయాన్ని కూడా ఈ పాలకమండలి కంటిన్యూ చేయడంతోనే ఈ ఘోర దుర్ఘటన తలెత్తింది. నిజానికి తిరుమలలో ఎన్ని గంటలైనా భక్తులు వేచి చూస్తూ క్యూ లైన్ లో శ్రీవారిని దర్శంచుకునే వారు. అక్కడ తొక్కిసలాట సమస్య ఉండదు. బ్రహ్మోత్సవాల సమయంలోనూ తిరుమలకు లక్షల సంఖ్యలో గరుడ వాహన సేవరోజు వచ్చినా ఇలాంటి దుర్ఘటన ఎన్నడూ జరగలేదు.కారణంగానే ఈ ఘటన జరిగిందని చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సయితం అంగీకరించారు. అది ఈ పాలకవర్గం చేసిన తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో మరొక అనుమానం కూడా అందరిలోనూ నెలకొంది. కావాలని ఈ దుర్ఘటనకు బాధ్యులు అయిన వారు పోలీసుల్లో ఉన్నారా? అన్న అనుమానం కూడా పాలకపక్షం నుంచి వ్యక్తమవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేశారు. పోలీసులు పదకొండు వందల మంది అక్కడ ఉన్నప్పటికీ దుర్ఘటన జరిగిందంటే ఏదో బలమైన కారణం ఉండి ఉంటుందన్న వారి అనుమానాన్ని జ్యుడిషియల్ విచారణలోనే తేలనుంది. మొత్తం మీద తిరుపతి ఘటనపై జగన్ బ్యాచ్ చుట్టూ అనేక అనుమానాలు కలుగుతున్నాయి.అంటే పోలీసుల్లోనే జగన్ అంటే అభిమానం ఉన్న వారు ఈ పనికి పాల్పడ్డారా? అన్నది విచారణలో తేలనుంది. బుడమేరు విజయవాడను ముంచెత్తినప్పుడు కూడా ఇదే తరహా ఆరోపణలు వినిపించాయి. కృష్ణా బ్యారేజీ వద్ద బోట్లు అడ్డుకట్ట వేసి గేట్లు విరగేటట్లు కొందరు ప్రయత్నం చేశారని అప్పట్లో అధికార పార్టీ నేతలు ఆరోపించారు. ఆ బోటును అక్కడి నుంచి తొలగించడానికి పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. అలాగే గేటును పునర్నించేందుకు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా తిరుపతి ఘటనపై కూడా అలాంటి అనుమానాలు కలుగుతున్నాయని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.

# ఆదివాసీయులు స్థితిగతులను మెరుగుపరుచుకోవాలి







**ఇప్పగూడ , రేగులగూడ ప్రాంతాల్లో పర్యటన**
**నైపుణ్యాభివృద్ధి పెంచుకునేలా పలు సూచనలు**
**బట్టలు , పుస్తకాలు ,పెన్నులు పంపిణీ**
**ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్ ,పొందూరు మహిళా పోలీస్ మద్ది లావణ్య**




**శ్రీకాకుళం , జనవరి 10 :** కొత్తూరు మండలం ఇప్పగూడ , రేగుల గూడ గిరిజన ప్రాంతాలలో శ్రీకాకుళం జిల్లా ఆడపిల్ల సేవా సొసైటీ ఫౌండర్,పొందూరు సచివాలయం 1 మహిళా పోలీస్ లావణ్య తన బృందం తో పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజన వాసులతో ఆమె మమేకం అయ్యారు.ఎన్నో కిలోమీటర్లు నడిచి గిరిజన ప్రాంతానికి చేరుకుని ఆదివాసీయుల జీవన విధానాలను , వారి ఆర్థిక పరిస్థితులను,ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఇలీషా జెంట్ చేతుల మీదుగా రాము ,హేమ దంపతుల సహకారంతో పాటు తమ ఫౌండేషన్ తరుపున ఆదివాసీయులకు బట్టలు , పుస్తకాలు , పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్య పై , జీవన విధానాలను మెరుగు పరిచే అంశాలపై అవగాహన కల్పించారు. నేటి సమాజంలో ఆడపిల్లకు విద్య అనేది అత్యంత అవసరమని ,విద్య అనేది ఆడపిల్లకు ఒక రక్షణ కవచం వంటిదని లావణ్య సూచించారు. ప్రతీ ఒక్క ఆడపిల్ల చదువుకు దూరం కాకూడదని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తమ స్థితిగతులను మెరుగు పరుచుకోవాలని పేర్కొన్నారు.గిరిజనులు పండించే అటవీ ఉత్పత్తులకు దళారుల బెడద వెంటాడుతుండటం తో సరైన గిట్టుబాటు ధర లేక ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. నేటి వరకు సరైన సహదారి సౌకర్యం లేకపోవడం తో గిరిజన గ్రామాల అభివృద్ధి ఆమడ దూరంలో ఉందన్నారు. అక్షరాస్యతకు దూరంగా, అనారోగ్య సమస్యలు వచ్చినపుడు సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆదివాసీ ప్రాంతంలో నివసించే ప్రజలకు వైద్య , విద్య పరంగా ఏ అవసరాలు ఉన్న తమ ఫౌండేషన్ కు తెలియజేస్తే తమ సంస్థ తరపున తప్పకుండా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు





**ఉత్తర ద్వార దర్శనానికి పోటెత్తిన భక్తులు**
**గోవింద నామ స్మరణతో మారు మ్రోగిన ఆలయ ప్రాంగణం**

**పొందూరు , జనవరి 10 :** అత్యంత పరమ పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో, పాత బస్టాండ్ సమీపంలో ఉన్న సి వేంకటేశ్వర స్వామి ఆలయాలలో ముక్కోటి ఏకాదశి శోభ సంతరించుకుంది.వేకువజాము నుండే భక్తులు ఆలయ ప్రాంగణం చేరుకుని బారులు తీరారు. దీంతో భక్తుల తాకిడితో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. గోవిందుని నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగింది. ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు వేద మంత్రాలతో కోదండ రామస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీటితో పాటు శ్రీ వేంకటేశ్వర ఆలయంలో పొందూరు శ్రీనివాసా ఆచార్యులు వేంకటేశ్వర స్వామికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు, మంగళ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్నాథ ఆచార్యులు మాట్లాడుతూ శేషతల్పం మీద శయనించి విష్ణుమూర్తిని దర్శించుకునేందుకు వైకుంఠానికి తరలివెల్లె ముక్కోటి దేవతలతో కలిసి భూలోకానికి తిరిగి వచ్చే శుభ సందర్భాన్ని వైకుంఠ ఏకాదశి గా పరిగణడం జరిగిందన్నారు. పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వారం నుండి స్వామిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగుతాయని తెలిపారు. మహా విష్ణువు యోగ నిద్ర నుండి లేచి భక్తులకు దర్శనమిస్తారన్నారు.

## నేడు మెలియాపుట్టి మండలంలో పర్యటించనున్న ఎమ్మెల్యే : ఎంజీఆర్



**మెలియాపుట్టి:** పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు నేడు గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా నేడు మెలియాపుట్టి మండలం శేఖరాపురం గ్రామంలో గోశాల ప్రారంభోత్సవంలో పాల్గొని, అనంతరం చాపర జడ్పీహెచ్ హైస్కూల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా పిలుపునిచ్చారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని వినతిపత్రం అందజేత



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** సిఆర్పిలుకు ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర విద్య శాఖ జెడి అబ్రహం కి వినతి పత్రం అందజేసిన రాష్ట్ర సిఆర్పిల అధ్యక్షులు రాంజీ ప్రసాద్ ప్రత్తిపాడు మంగళగిరి విద్యా భవన్ నందు రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఎస్ అబ్రహం ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర సీఆర్పీల అధ్యక్షుడు ఎలిపే రాంజీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఎం. వేణుగోపాల్ యాదవ్ మరియు రామారావు లు కలిశారు.గడిచిన 5 సంవత్సరాలు గా వేతనాలు పెంచలేదని తక్షణమే వేతనాలు పెంచాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని జె డి ని కోరినట్లు రాంజీ ప్రసాద్ తెలియజేశారు

## రాచపల్లిలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని రాచపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు వెలుగు ఏపిఎం వై వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ముగ్గల పోటీల్లో ప్రథమ బహుమతి ఈగల సంధ్య , ద్వితీయ బహుమతి కేశవరపు స్వాతి , తృతీయ బహుమతి తూము సత్యా దేవి గెలుపొందారు. వీరికి ఏపిఎం వై వెంకట్ చేతుల మీదుగా బహుమతి లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ప్రత్తిపాడు సెక్టర్ ఎంటి ఎం చిన్నబాబు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వలన నేల ఆరోగ్యం మరియు మన ఆరోగ్యాలు బాగుంటాయని ప్రతి డ్వాక్రా సభ్యు రాలు ఇంటి దగ్గర పెరటి తోటలు పెంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు అలాగే ఈ పోటీల్లో పాల్గొన్న సభ్యులందరికీ కన్సల్టెంట్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం శాఖ సిబ్బంది యూనిట్ 2 ఇంచార్జ్ ఐసిఆర్పి ఈ కార్యక్రమంలో ఎల్ 3 మాసా లక్ష్మి, గొ%శీ%ప దుర్గాదేవి, ఇసరపూ రమ్య తదితరులు పాల్గొన్నారు

## త్వరలో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభిస్తాం: గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జనవరి 10 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** త్వరలో గుంతకల్లు పట్టణంలో పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభించి, విద్యార్థులకు విద్యను అందుబాటులోకి తీసుకొస్తామని గుంతకల్లు టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి తెలిపారు. కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో గుంతకల్లు మండలానికి నూతన పాలిటెక్నిక్ కాలేజ్ నిర్మాణాని కి నిధులు మంజూరు కావడంతో కాలేజీ నిర్మాణానికి,గుమ్మనూరు నారాయణస్వామి,తాసిల్దార్ రమాదేవి,సర్వేయర్, సంబంధిత కాలేజీ ప్రిన్సిపల్ తో కలిసి పాలిటెక్నిక్ కళాశాలను మరియు ధోనిముకలా రోడ్డు ఎన్టీఆర్ టిడ్కో ఇండ్లు వెనకవైపు మరియు బళ్లారి హైవే సర్వే నెంబర్ 9, రెండు స్థలాలను సందర్శించి పరిశీలనలో తీసుకొని చర్చించడం జరిగింది.త్వరలో నిర్మాణాన్ని పూర్తి చేసి గుంటకల్లు నియోజకవర్గం విద్యార్థు లకు,పాలిటెక్నిక్ విద్యను అందుబాటులోకి తీసుకొస్తామని గుమ్మనూరు నారాయణస్వామి తెలియజేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కి గజమాల సమర్పించిన గుమ్మనూరు శ్రీనివాసులు





**గుంతకల్లు జనవరి 10 ప్రజా జ్యోతి ప్రతినిధి (ఆనందరాజు):** శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గ%శీ% శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు స్వామి వారికీ గజమాల, మరియు పండ్లు సమర్పించి, స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ పర్వదినమున భగవంతుడి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని,అలాగే పాడి పంటలతో ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజ ప్రత్యేక పూజలు చేయించారు.ఈ కార్యక్రమంలో ఛాయపురం చంద్ర,ప్రకాష్ రెడ్డి,కోడి శిన,యుగేందర్,ఉమామహేశ్వరీ,గుమ్మనూరు సిద్ధూ, వాల్మీకి సతీష్ ఎన్.బి.కె, రమణ,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ భారతి విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలు






**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీను** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం రాచపల్లి, ఓమ్మంగి గ్రామాల్లో ఉన్న శ్రీ భారతి విద్యాసంస్థల్లో సంక్రాంతి సంబరాలు ఆ విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత వీరబాబు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశేషాలు తెలియజేసి భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ప్రతి ఒక్కరు గౌరవించి ఆచరించాలన్నారు అలాగే విద్యార్థులందరూ ఆనందోత్సాహాలతో ఈ సంక్రాంతి పెద్ద పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.విద్యాసంస్థల ఆవరణలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, గాలిపటాల ప్రదర్శన, బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్ ఎన్ జూనియర్ కాలేజ్ అధినేత ఎస్ జి రామారావు, ప్రిన్సిపాల్ ఆర్ బుల్లి రామన్న, ఏవో లు పి మూర్తి, సిహెచ్ రాము, ఎస్ సత్యనారాయణ, ఎస్ గంగ బాబు, ఆర్ నాగ చిన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# 11వ తేదీ నుండి ఏమ్మెల్యే కప్ సౌత్ స్టేటు లెవెల్ వాలీబాల్ పోటీలు.





**13 వ తేదీన సంక్రాంతి సంబరాలు ముగింపు వేడుకలు.**

**ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరగనున్నాయి.**

**రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు.**

సంక్రాంతి సంబరాల్లో భాగంగా గత 11 సంవత్సరాలుగా ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎమ్మెల్యే కప్ సౌత్ స్టేట్ లెవెల్ వాలీబాల్ పోటీలు ఈనెల 11వ తేదీ నుంచి జరుగుతాయని ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్, మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు బి.ఆర్.ఎం వి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. బి.ఆర్.ఎం.వి. ఉన్నత పాఠశాల గ్రౌండ్లో మూడు రోజులు పాటు రాత్రి, పగలు ఫ్లడ్ లైటింగులో జరిగే ఈ పోటీలు ఈ ఏడాది ప్రముఖ ఆడిటర్ కలిదిండి రామరాజు పేరిట జరుపుతున్నామన్నారు. యువతను జూద ఆటల వైపు వెళ్లకూడదని ఉద్దేశంతోనే పాలకొల్లుకు విశిష్టత గల వాలీబాల్ పోటీలను మహిళలు, పురుషులు వేర్వేరు విభాగాల్లో జరుగుతాయి అన్నారు. పోటీల్లోని విజేతలకు నగదు బహుమతి తో పాటు షీల్డ్ లను అందజేయబడు తుందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ పోటీలను 11 వ తేదీ సాయంత్రం 4:00 గంటలకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అధ్నన్ నయీం ఆస్మి ప్రారంభిస్తారు అన్నారు.

**13 వ తేదీన ముగింపు సంబరాలు.**

సంక్రాంతి సంబరాల ముగింపు వేడుకలు 13 వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు జరగనున్నాయని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా సంక్రాంతి పండుగ చాటి చెప్పేలా వివిధ రకాల పిండి వంటలు, పాటలు, జానపద నృత్యాలు, గంగిరెద్దుల సన్నాయిలు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, బొమ్మల కొలువు, కోలాటాలు వంటి పల్లె కళారూపాలు ఎన్నో కార్యక్రమాలతో సందడిగా మారుతుంది. వీటితోపాటు సినీ గాయకురాలు మౌళవిక, సినీ గాయకుడు రఘు కుంచే, సినీ నటులు ప్రదీప్, జబర్దస్త్ ఫేమ్ బుల్లెట్ భాస్కర్, నరేష్, జితేంద్ర, శ్రీదేవి డ్రామా కంపెనీ ఫేమ్ సత్య సంగీత విభావరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించనున్నాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో మహిళలకు జరిగిన ముగ్గుల పోటీ విజేతలకు, వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేయబడును. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, జనసేన నాయకులు బన్నీ వాసు, బోణం చినబాబు, బిజెపి నాయకులు ఉన్నమట్ల కబర్ధి, ఎర్రం శెట్టి పద్మారావు తదితరులు పాల్గొంటారు. సంక్రాంతి సంబరాలకు నియోజకవర్గంలోని ప్రజలందరూ కుటుంబ సమేతంగా వచ్చి ఆనందాన్ని పొందాలని మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చేట్టి బాబు, కర్నని గౌరు నాయుడు,బోనం చిన్నబాబు, ఉన్నమట్ల కబర్ధి ,యర్రంశెట్టి పద్మారావు, మహమ్మద్ జానీ, పీతల శ్రీనివాస్, అంగర చిన్న , దాసరి రత్నం రాజు,పాలవలస తులసిరావు, తులా రామలింగేశ్వరరావు, ఇంటి శ్రీరాముడు, కె. జయప్రకాష్ నారాయణ, బీరక ప్రసాద్, బందెల భాస్కరరావు, మేడిశెట్టి కేశవ, తదితరులు పాల్గొన్నారు.

# వాలీ బాల్ చాంపియన్ తమిళనాడు...





**కర్నాటక ద్వితీయ,హర్యానా తృతీయ స్థానాలు కైవసం..**

**విజయవాడ, జనవరి 10:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక పి బి సిద్దార్థ కళాశాల మైదానం లో గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న 68 వ స్కూల్ గేమ్స్ అండర్ 19 బాలికల జాతీయ వాలీ బాల్ పోటీల్లో తమిళనాడు బాలికలు ఛాం పియన్లు గా నిలిచారు. శుక్రవారం జరిగిన ఫైనల్స్ లో తమిళనాడు 3-0 సెట్లతో కర్నాటకపై ఘన విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. కర్నాటక ద్వితీయ స్థానం పొందింది. డిఫెన్స్ అత్యంత బలంగా ఉన్న కర్నాటక జట్టు తమిళనాడు అఫెన్స్ దెబ్బకు కుదేలైంది. తమిళనాడు జట్టులో భారత జట్టు క్రీడాకారిణి లు పవిత్ర,ప్రతిభ,సాధన లు నెట్ పై అద్భుతమైన షాట్లు కొట్టి కర్నాటక జట్టుకు కోలుకోలేని దెబ్బకొట్టారు .ఆడిన మూడు సేట్లలో కాస్త రెండో సెట్ తప్ప కర్నాటక గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. తమిళనాడు అల్ రౌండ్ ఆటతీరు ప్రదర్శించి సునాయాసం గా టైటిల్ ను చేజిక్కించుకుంది. 25-11,25-22,25-9 స్కోర్ తో తమిళనాడు విజయం సాధించింది. తృతీయ స్థానానికి జరిగిన పోటీలో హర్యానా 25-22,26-24,25-13 స్కోరుతో కేరళ పై గెలుపొందింది. హర్యానా కూడా విజయం కోసం చెమటోడ్చింది. మొదటి రెండు సెట్లు అతి కష్టం పై గెలుపొందగా మూడో సెట్ లో విజృభించి అద్భుతమైన షాట్లతో కేరళ ను మట్టికరిపించి విజయాన్ని అందుకొని తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం లో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి భానుమూర్తి రాజు, వాలీ బాల్ అర్జున ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఏ వి రమణారావు, శాప్ మాజీ చైర్మన్ పి అంకమ్మ చౌదరి,సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ సి హెచ్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర స్కూల్ గేమ్స్ సహాయ కార్యదర్శి కె వి రాధాకృష్ణ, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి వి. రవికాంత లు పాల్గొన్నారు

## మోడీ నేతృత్వంలో
# దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది








**కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి**

**పుట్టపర్తి జనవరి 10:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది అనికేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం పాలసముద్రంలో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రులుపాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 74వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ (IRS) పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. ఆయనతో పాటు ఐఆర్ఎస్ అధికారి OSH. అల్కేష్ ఉత్తమ్, ఐపీఎస్ నీరజ్ మిశ్రా, కలెక్టర్ చేతన్, ఎస్పీలు రత్న, రవీంద్ర గుప్తాపాల్గొన్నారు .మొదటిసారిగా నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి, ట్రైనీ ఐపీ ఎస్ ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరిమాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చెన్న కేశవ స్వామి వారిని దర్శించుకున్న బిజెపి మంత్రి కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు



**ధర్మవరం జనవరి 10:** వైకుంఠ ఏకాదశి పర్వదినం శుభ సందర్భంగా ధర్మవరం శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి వారిని శుక్రవారం పలువురు దర్శించు కున్నారు. వారిలో ధర్మవరం బిజెపి మంత్రి కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి తదితరులు వున్నారు. వీరికి ఆలయం అడ్ హాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్ స్వాగతం పలికారు.

## ముక్కోటి ఏకాదశి దర్శనం చేసుకున్న జనసేన నాయకులు చిలకం మధు



**ధర్మవరం జనవరి 10:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయానికి, కొత్తపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మరియు ఆయన కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా చిలకం మధు మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం ప్రజలు అందరికీ జనసేన తరుపున వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేసారు.

## వైకుంఠ ఏకాదశి సందర్బంగా చెన్నకేశవస్వామి ఆలయంలో వివేకానంద విద్యార్థుల సేవా భావం!



**ధర్మవరం జనవరి 10:** ధర్మవరం పట్టణంలో వెలసిన శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వామి సేవలో పాల్గొన్నారు. తెల్లవారుఝాము నుండే నిలబడిన ఉన్న భక్తులను క్యూలో పంపుతూ పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా ఎలాంటి ఇబ్బందులకు అవకాశం లేకుండా భక్తులకు స్వామి దర్శనం కలిగేలా సహకరించారు. వీరికి దేవాలయ అడ్హాక్ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీష్ ప్రసాద్ మరియూ ఆలయ,కమిటీ సభ్యులు, వివేకానంద కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి,డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ కరణం హర్ష వర్ధన్ అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా అయ్యప్ప స్వామి దేవస్థానంలో పెద్ద పడిపూజ నిర్వహించిన బైరెడ్డి, దారపనేని





**కనిగిరి జనవరి 10** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భముగా పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి, చిమట కార్తీక్ స్వామి పేద మంత్రాలతో అయ్యప్ప స్వామి దేవస్థానం దద్దరిల్లేలా పెద్ద పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. మొట్టమొదటిగా విఘ్నేశ్వర స్వామి పూజతో మొదలుపెట్టి, సుబ్రహ్మణ్యస్వామి, మాళికాపుర మాత, నాగదేవత లకు ఘనంగా వేద పండితుల వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) పర్యవేక్షణలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా పెద్ద పడిపూజ కార్యక్రమం ఆద్యాతం ఏర్పాట్లను పర్యవేక్షించారు. అయ్యప్ప స్వామి దేవస్థానంలో 18 మెట్లకు ప్రతి మెట్టు కు పడిపూజ వెలిగించి స్వామివారి కృపకు బైరెడ్డి, దారపనేని పాత్రులైనారు. పెద్ద పడిపూజ కార్యక్రమాన్ని వీక్షించుటకు అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు బైరెడ్డి జయరామిరెడ్డి ఉదయం అల్పాహారం భిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్లు కావిటి వెంకటసుబ్బయ్య, గుత్తి వెంకటరాజా, మన్నం రమణయ్య, ఓగూరి ఏడుకొండలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు

# పారిశుద్ధ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు...

**ధర్మవరం జనవరి 10:** తమ సమస్యల పై దీక్షలు చేపట్టిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇంజనీరింగ్ కమిటీ నాయకులు లింగరాజు ,సూర్యనారాయణ, మున్సిపల్ పాఠశాలల ఆయాల యూనియన్ నాయకులు చౌడమ్మ జయమ్మ సంఘీభావం తెలపడం జరిగినది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ధర్మవరం మున్సిపల్ ఆఫీస్ వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికులు కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని ఈరోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా జె.వి రమణ సిఐటియు మండల కన్వీనర్, టీ అయ్యుబుఖాన్, ఎల్. ఆదినారాయణ ఎం బాబు కో కన్వీనర్, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక జిల్లా అధ్యక్షుడు బొగ్గు నాగరాజు, పట్టణ కార్యదర్శి, జయ, పారిశుద్ధ్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్, పట్టణ కార్యదర్శి ముకుంద మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పర్యయాయాలు వినతి పత్రాలు ఇవ్వడం జరిగినదని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదని ముఖ్యంగా సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సంబంధించిన జీవోలను వెంటనే విడుదల







చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి రెగ్యులరైజ్ చేయాలని, ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, చనిపోయిన కార్మిక కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని, నాలుగు కార్మిక కోడలు రద్దు చేయాలని, పట్టణ జనాభాను బట్టి కార్మిక సంఖ్యను పెంచాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం నాయకులు అనిల్ కుమార్, దస్తగిరి, పెద్దన్న ,కాటమయ్య, బాబు, సురేష్,, పారిశుద్ధ కార్మిక సంఘం నాయకులు కేశవ,, రామకృష్ణ, ఓబుళపతి, ఓబులేసు, ముత్యాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మౌలిక వసతులు కల్పిస్తే అద్భుత ఫలితాలు

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్

**విజయవాడ, జనవరి10:** క్రీడలకు, క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే అద్భుత ఫలితాలు వస్తాయని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ అభిప్రాయం వ్యక్తం చేసారు.స్థానికి పి బి సిద్ధార్థ కళాశాల మైదానం లో జరుగుతున్న స్కూల్ గేమ్స్ జాతీయ బాలికల వాలీ బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సభలో కేశినేని శివానాథ్ మాట్లాడుతూ క్రీడలకు తగినన్ని మౌలిక వసతులు లేవని అందుకే క్రీడల్లో ఆశించినంత ఫలితాలు రాష్ట్రానికి రావడం లేదన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని క్రీడా హబ్ గా మార్చడానికి ప్రణాళిక రూపొందించారని తొందరలోనే రాష్ట్ర క్రీడాకారులకు అన్ని క్రీడా వసతులు అందుతాయని చెప్పారు.తమిళనాడు,కర్నాటక ఇతర రాష్ట్రాలలో క్రీడా వసతులు పుష్కలం గా ఉన్నాయని అందువల్లే వారు క్రీడల్లో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని కొనియాడారు.పాఠశాల స్థాయి నుంచే మెరుగైన క్రీడాకారులు తయారవ్వాలనే ఉద్దేశ్యం తో తన నిధులనుంచి నియోజక వర్గం లో ఉన్న 140 ఉన్నత పాఠశాలల కు క్రీడా పరికరాలను అందజేస్తున్నట్టు వెల్లడించారు.సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రం లో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కంకణ%శీ% కట్టుకుందని గత ఏడాది 29 కోట్ల రూపాయలతో రాష్ట్రం లో ఉన్న 34 వేల పాఠశాలలకు క్రీడా సామాగ్రి అందజేస్తే ఈ ఏడాది 40 కోట్ల రూపాయలతో అందజేస్తున్నమన్నారు. పాఠశాలల క్రీడలకు కూడా




క్రీడాకారులు జిల్లా జట్ల ఎంపికలు సమయం లో ఇబ్బందులు కలుగకుండా వార్కి మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని దేశం లో నే ఇటువంటి చర్యలు ఎవరు చేపట్టలేదని ఆ ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు.ఈ ఏడాది జాతీయ స్కూల్ గేమ్స్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు 38 పతకాలు సాధించారని తెలిపారు.రాబోయే కాలం లో క్రీడలకు పెద్ద పీట వేస్తున్నామని భవిష్యత్తులో రాష్ట్రానికి క్రీడల్లో ఉత్తమ ఫలితాలతో అగ్ర స్థానం లో ఉంటుందని అన్నారు.రాష్ట్ర స్కూల్ గేమ్స్ కార్యదర్శి జి భాను మూర్తి రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,సమగ్ర శిక్ష స్కూల్ గేమ్స్ కు ఆర్థికం గా కానీ క్రీడాకారుల సదుపాయాల విషయం లో పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్నార ని అన్నారు.

## మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహ రిసెప్షన్ కు హాజరైన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె కుటుంబ సభ్యులు






**కర్నూల్ జనవరి 10:** కర్నూలు పట్టణంలోని SAP క్యాంప్ లో జరిగిన రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ,శిల్పా భరత్ గారి కుమార్తె బొమ్మిడాల ఆర్య పాణ్యం నలిన్ వెడ్స్ బొమ్మిడాల వెంకట శ్రీ నలిన్ గారి వివాహా రిసెప్షన్ కార్యక్రమానికి శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి కర్నూలుకు విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి కోడలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మరియు కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వారి కుమారుడు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ అపూర్వస్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ఆశీర్వదించారు.

# వైకుంఠ ఏకాదశి కి పటిష్ట భద్రత



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని దేవాలయాల వద్ద నిర్వహిస్తున్న పోలీసు బందోబస్తు, భద్రతలను పర్యవేక్షించిన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం జనవరి 10:** అనంతపురం జిల్లాలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున బందోబస్తు భద్రత చర్యలు తీసుకున్నామని ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరగడానికి వీలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు. అనంతపురం జిల్లా అనంతపురంనగరంలోని అతి పురాతనమైన చెన్నకేశవ దేవాలయం వద్ద బందోబస్తును పర్యవేక్షించి భక్తుల క్యూలైన్ లను జిల్లా ఎస్పీ పి జగదీష్ పరిశీలించారు. స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా మరియు ఇబ్బంది పడకుండా బందోబస్తు పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దర్శనం కోసం వచ్చి తల్లిదండ్రుల నుండీ తప్పిపోయిన మూడేళ్ల బాలుడి ఆచూకీ కనుగొని ఆ తల్లిదండ్రులకు బాలుడిని అప్పగించిన జిల్లా ఎస్పీ పి జగదీష్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు

## ధర్మవరం లో ఎంప్లాయిస్ మెగా షటిల్ టోర్నీ

ధర్మవరం ఆర్ డి ఓ మహేష్ చేతుల మీదుగా కరపత్రాలు విడుదల



**ధర్మవరం జనవరి 10:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 మరియు 2 వ తేదీలలో ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతిలో ధర్మవరం ఎంప్లాయిస్ మెగా షటిల్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతోంది. ఈ టోర్నమెంట్లో ధర్మవరం పట్టణంలో గల ఉద్యోగస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని మెగా షటిల్ టోర్నమెంట్ను నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ప్రసాద్ ,ప్రవీణ్, నరసింహమూర్తి, శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ టోర్నీలో పాల్గొనే వారు ఈనెల 25వతేదీ లోగా పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎంట్రీఫీజు రూ.600 చెల్లించాలన్నారు. ఈ టోర్నీలో గెలుపొందినవారికి మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ. 5వేలు, టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మెమెంటు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9701213058 , 80734 59509 , 81797 74420 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## పాడిపశువుల పెంపకంతో రైతుల ఆర్థికాభివృద్ధి

-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి



**రాప్తాడు, జనవరి 10:** పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి పొందవచ్చని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి తెలిపారు.పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లి, గాండ్లపర్తి, జి.కొత్తపల్లి, పుల్లలరేవు, హంపాపురం, బండమీదపల్లి, ఎర్రగుంట పంచాయతీల్లో గోకులం షెడ్లను ఏపీఓ సావిత్రి, ఈసీ మురళీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా సబ్సిడీ కింద మంజూరు చేసిన 23 గోకులం షెడ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, డిష్ వెంకట్రాముడు, ప్రసన్నాయపల్లి శీనా, పసుపుల కిష్ట, దేవర నారాయణస్వామి, ఎంపీటీసీ మోదుపల్లి రవి, సర్పంచ్ నరేష్, బోయ గోపాల్, పాలిపి నరేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం.సుధాకర్, తలారి శివ, నంబూరి మధు, అశ్విని, రామానాయుడు, వినోద్ కుమార్, తలారి విజయ్, ఉప్పర రాము తదితరులు ఉన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు అదనంగావంద ఎకరాలు

-కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**రాప్తాడు, జనవరి 10:** మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఉన్న ఏపీఐఐసి పరిధిలో 100 ఎకరాల్లో అదనంగా ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని శుక్రవారం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించి ఇందుకు సంబంధించిన భూమిని సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అదనంగా 100 ఎకరాల్లో అదనంగా ఏర్పాటు చేసే ఎంఎస్ఎంఈ పార్క్ లో రోడ్, ఎలక్ట్రిసిటీ, డ్రైన్ ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ వాటర్ పరిస్థితి ఎలా ఉంది, ఎంత స్థలం అందుబాటులో ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎస్ఎంఈ పార్క్ లో ఉన్న కొన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.విజయకుమారి, ఏపీఐఐసి మేనేజర్ సాగర్, సర్వేయర్ రామాంజనేయులు, ఆర్ఐ కరుణాకర్, వీఆర్ఓలు చక్రధర్, లక్ష్మీనారాయణ చౌదరి, సాయి, సచివాలయ సర్వేయర్లు సాయి, గంగాధర్, ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతల ఆశీస్సులు నగర ప్రజలపై ఉండాలి

నగరంలోని ప్రధాన వైష్ణవ ఆలయాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పూజలు

**అనంతపురం జనవరి 10:** అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్ ప్రజలకుముక్కోటి





దేవతల ఆశీస్సులు అనంతపురం నగర ప్రజల పై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆయన నగరంలోని పలు వైష్ణవ ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం మీదుగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా పాతూరు చెన్నకేశవస్వామి ఆలయం, శ్రీకంఠం సర్కిలోని వెంకటేశ్వర స్వామి, హౌసింగ్ బోర్డు వెంకటేశ్వరస్వామి ఆలయాలకు వెళ్లారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులనడిగి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. అక్కడున్న పోలీసులకు, ఆలయ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తినివ్వాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయాల వద్ద పోలీసులు, నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని.. గత రెండు మూడు రోజులుగా ఎంతో శ్రమించారన్నారు. వేలాది మంది ఆలయాలకు వస్తున్నా.. ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశారన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాల వద్ద సంయనంతో ఉండాలని.. కాస్త ఆలస్యమైనా అందరికీ దర్శనం కలిగేలా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఎవరూ తొందరగా వెళ్లాలని తోపులాటలు చేసుకోవద్దని నగర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

# ఆలివ్ ఆకులతో ఆరోగ్యం



ఇది అజీర్ణాన్ని నివారిస్తుంది. సాయంత్రం సమయాల్లో కూడా ఆలివ్ టీని తాగవచ్చు. ఈ టీ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరానికి గొప్ప విశ్రాంతిని ఇస్తుంది. దీన్ని తాగడం వల్ల రాత్రిపూట మంచి నిద్ర వస్తుంది. అలాగే, వ్యాయామం లేదా యోగా తర్వాత కూడా ఈ టీని తాగవచ్చు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కండరాల అలసటను తగ్గిస్తుంది. ఆలివ్ ఆయిల్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే ఆలివ్ ఆకుల్లో కూడా ఆరోగ్యానికి మేలు చేసే గుణాలు, చాలా ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా. ఆలివ్ ఆకులతో తయారు చేసిన టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం మెరుగుపడుతుంది. ఆలివ్ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీవైరల్ లక్షణాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆలివ్ ఆకులతో తయారు చేసిన టీ తాగటం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆలివ్ ఆకులు.. రక్తపోటు, కొలెస్ట్రాల్ రెండింటినీ తగ్గించగలవు. ఆలివ్ ఆకు సారాన్ని తింటే ధమనుల్లో పూడికలు తగ్గిపోతాయి. పసుపుతో పాటు ఈ మొక్క ఆకులు కూడా ఎన్నో రకాల పోషకాలు నిండివున్నాయని చెబుతున్నారు.. వీటిలో ఉండే కర్కుమిన్ అనే సమ్మేళనం, ధమనులతో పాటు శరీర కణాల్లో వాపును తగ్గించగలదు. పసుపు ఆకులను కూరల్లో వేసుకొని తింటే గుండె ఆరోగ్యం బాగుంటుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఆలివ్ టీ తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఖాళీ కడుపుతో ఆలివ్ టీ తాగడం వల్ల శరీరం నిర్విషీకరణ చెందుతుంది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. ప్రతి రోజూ ఉదయాన్నే దీని టీ తాగడం వల్ల శరీరానికి శక్తి అందుతుంది. రోజంతా ఫ్రెష్ గా అనిపిస్తుంది. భోజనం చేసిన 30 నిమిషాల తర్వాత కూడా ఈ టీ తాగవచ్చు. ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో చాలా సహాయపడుతుంది. ఇది అజీర్ణాన్ని నివారిస్తుంది. సాయంత్రం సమయాల్లో కూడా ఆలివ్ టీని తాగవచ్చు. ఈ టీ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరానికి గొప్ప విశ్రాంతిని ఇస్తుంది. దీన్ని తాగడం వల్ల రాత్రిపూట మంచి నిద్ర వస్తుంది. అలాగే, వ్యాయామం లేదా యోగా తర్వాత కూడా ఈ టీని తాగవచ్చు. ఇది శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది. కండరాల అలసటను తగ్గిస్తుంది.

## చన్నీళ్లతో స్నానం చేస్తున్నారా?



చాలా మందికి కాలమేదైనా చల్లటి నీటితో స్నానం చేయడం అలవాటు. దీంతో అన్ని కాలాల్లో గజగజ వణుకుతూనే చన్నీటి స్నానం చేస్తుంటారు. అయితే ఇలా చేయడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా కొన్నిరకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు చలికాలంలో చన్నీటి స్నానం చేయడం ప్రాణానికి ప్రమాదకరం అంటున్నారు నిపుణులు. చాలా మంది చలికాలంలోనూ చల్లటి నీటితో స్నానం చేయడానికి ఇష్టపడతారు. చల్లటి నీళ్లతో స్నానం చేయడం వల్ల శరీరానికి ఒక రకమైన తాజాదనం, ఉల్లాసం లభిస్తాయని చాలా మంది భావిస్తారు. అయితే మీకు తెలుసా? కొన్నిసార్లు ఈ రకమైన అలవాటు ఆరోగ్యానికి ప్రమాదకరం. చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల స్ట్రోక్ ముప్పు పెరుగుతుంది. అవును.. ఇది నిజం. కొన్ని పరిశోధనల ద్వారా ఈ విషయం రుజువైంది. మెదడుకు రక్త ప్రసరణ మందగించినప్పుడు లేదా ఆగిపోయినప్పుడు సాధారణంగా స్ట్రోక్ సంభవిస్తుంది. ఇలాంటప్పుడు మెదడులోని కొన్ని భాగాలకు ఆక్సిజన్ డెలివరీ ఆలస్యం అవుతుంది. ఈ పరిస్థితి చాలా ప్రమాదకరమైనది. సకాలంలో చికిత్స చేయకపోతే మరణానికి దారితీస్తుంది. దీన్ని సెరిబ్రల్ పాల్సీ అంటారు. కాబట్టి చల్లని నీరు సెరిబ్రల్ పాల్సీ ప్రమాదాన్ని ఎలా పెంచుతుందో ఇక్కడ తెలుసుకుందాం. సీనియర్ వైద్యుడు డా. అజయ్ కుమార్ మాట్లాడుతూ.. తలపై నేరుగా చల్లటి నీటిని పోయడం వల్ల సెరిబ్రల్ పాల్సీ ప్రమాదం పెరుగుతుంది. దీనికి కారణం నేరుగా తలపై చల్లటి నీటిని పోసుకున్నప్పుడు మెదడులోని నరాలు ఒక్కసారిగా కుంచించుకుపోవడం వల్ల రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. అంతేకాకుండా చల్లటి నీళ్లతో స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత ఒక్కసారిగా తగ్గుతుంది. దీని వల్ల శరీరంలో బలహీనత, అలసట, తలతిరగడం, గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలు తలెత్తుతాయి. చల్లటి నీటితో స్నానం చేసేటప్పుడు చేతులు, కాళ్ళు, వీపు వంటి శరీరంలోని ఇతర భాగాలపై తొలుత నీటిని పోయాలి. ఇలా చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది. ఆ తర్వాత తలకు నీళ్లను పోసుకోవచ్చు. ఈ విధంగా చల్లటి నీటితో స్నానం చేయవచ్చు. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉంటే లేదా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉంటే మాత్రం చన్నీటి స్నానం అంత మంచిది కాదు. ముఖ్యంగా అధిక రక్తపోటు, గుండె జబ్బులు ఉంటే చల్లటి నీటితో స్నానం చేయడం ప్రమాదకరం. ఆరోగ్యానికి అనుగుణంగా గోరువెచ్చని నీటితో స్నానం చేయడం అలవాటు చేసుకోవాలి.

## ఉసిరిరసంలో చియా గింజలు వేసుకొని తాగితే..



ప్రస్తుతం దేశవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతోంది. చలికాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉన్నప్పటికీ ఆరోగ్య పరంగా ప్రమాదకరం. శీతాకాలంలో రోగనిరోధక శక్తి బలహీనంగా మారుతుంది. వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. మారుతున్న వాతావరణంలో రోగనిరోధక శక్తిని బలంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, ఉదయం కొన్ని ప్రత్యేక మూలికలను తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అందులో భాగంగా ఉసిరి రసం, చియా సీడ్స్ కలిపి తీసుకోవాలంటున్నారు నిపుణులు.. విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఉసిరి, చియా గింజలను ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే రోగనిరోధక శక్తి బలోపేతం అవుతుంది. బరువు కూడా తగ్గుతుంది. ఉసిరి, చియా గింజల నీటిని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే, జీవక్రియను పెంచి, రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉసిరి మూడు దోషాలను వాత, పిత్త, కఫాలను సమతుల్యం చేసే ఔషధ గుణాలు కలిగిన మూలిక. దీన్ని తీసుకోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు నయమవుతాయి. ఇందులో విటమిన్లు, ముఖ్యంగా విటమిన్ సి, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఉసిరి, చియా గింజలు రెండూ ఆరోగ్యానికి ఎంతో మంచివే. అయితే ఉసిరి రసంలో చియా గింజలు వేసుకొని తాగితే మరింత మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉసిరి రసం చియా విత్తనాలు కలిపి తాగడం వల్ల జీర్ణ క్రియ బాగుంటుంది. చియాలోకి ఫైబర్, ఉసిరిలోని డైజెస్టివ్ ఎంజైమ్స్ ను ఉత్తేజ పరిచే గుణం ఉంటాయి.బరువు తగ్గాలనుకునే వాళ్లు ఉసిరి రసం చియా గింజలను కలిపి తాగాల్సిందే. చియా గింజలు కడుపు ఫుల్ అయ్యేలా చేస్తుంది. అటు ఉసిరి జ్యూస్ కొవ్వును కరిగిస్తుంది. ఉసిరి రసం చియా గింజల్లో రోజువారీ మన శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ ఉంటాయి. దీనిని రోజూ తాగడం చాలా మంచిది. చియా గింజలు ఉసిరి రసంలోని విటమిన్ సి వల్ల ఇమ్యూనిటీ పెరిగి చలికాలంలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది. ఉసిరి చియా మిశ్రమంలోని యాంటీఆక్సిడెంట్ల వల్ల చర్మ ఆరోగ్యం మెరుగవుతుంది. చియా ఉసిరి రసం తాగడం వల్ల శరీరం ఎక్కువసేపు హైడ్రేటెడ్‌గా ఉంటుంది. ఉసిరి రసం చియా గింజల మిశ్రమాన్ని చలికాలంలోనే కాదు ఎప్పుడైనా తీసుకోవచ్చు.

## జామచిగురు తింటే ఎలాంటి వ్యాధులు రానే రావు



జామ పండ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. కేవలం కాయల్లోనే కాకుండా ఆకుల్లో కూడా బోలెడన్ని ఆరోగ్య లాభాలు ఉన్నాయి. జామ చిగురును ప్రతి రోజూ తినడం వల్ల అనేక సమస్యలు రాకుండా కంట్రోల్ చేసుకోవచ్చు. ఏడాది మొత్తం లభించే పండ్లలో జామ పండ్లు కూడా ఒకటి. కానీ వింటర్ సీజన్‌లో ఇవి మరింత ఫ్రెష్‌గా ఉంటాయి. అప్పుడే చిగురు పడుతూ కాయలు వస్తూ ఉంటాయి. జామ కాయలు ఎంతో రుచిగా ఉంటాయి. చవకగా దొరికే పండ్లలో జామకాయలు కూడా ఒకటి. జామకాయల్లో ఎన్నో ఆరోగ్య పోషకాలు ఉన్నాయి. రోజుకు ఒక జామ పండు తిన్నా.. వ్యాధులు, ఇన్ఫెక్షన్లు త్వరగా ఎటాక్ కాకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ పండ్లను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. కేవలం పండ్ల వల్లే కాకుండా జామ చిగురు తిన్నా ఎంతో మంచిది. జామ చిగురు తింటే జీర్ణ సమస్యలు చాలా వరకు కంట్రోల్ అవుతాయి. పూర్వం లేత ఆకుల్లో చింత పండు, కారం, ఉప్పు పెట్టుకుని తినేవారు. ఇది చాలా రుచిగా ఉంటుంది. జామ చిగురు తింటే గ్యాస్, మలబద్ధకం, అజీర్తి సమస్యలు రావు. రక్తం కూడా శుభ్రం అవుతుంది. రక్త ప్రసరణ వేగవంతంగా జరుగుతుంది. రక్తంలో ఉండే మలినాలు, విష పదార్థాలు బయటకు పోతాయి. చర్మం ఎంతో కాంతివంతంగా తయారవుతుంది. చర్మ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. శరీరంలో కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. హార్ట్ ఎటాక్‌లు, బ్రెయిన్ స్ట్రోక్‌లు రాకుండా ఉంటాయి. జామ ఆకులు లేదా చిగురును తలకు రాస్తే.. కుదుళ్లు స్ట్రాంగ్‌గా మారతాయి. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. జామ ఆకులు మరిగించిన నీటిని తాగితే దగ్గు, శ్వాస సమస్యలు, జలుబు తగ్గుతుంది.



## ఉదయాన్నే ఖాళీ కడుపుతో యాలకుల వాటర్ తాగితే..

ఇటీవలి కాలంలో చాలా మంది డీటాక్స్ వాటర్‌ను అలవాటుగా చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా కీరదోస, మెంతుల నీరు, జిలకర్ర, సోంపు వాటర్ ఇలాంటివి ఎక్కువగా తీసుకుంటున్నారు. అయితే, యాలకుల వాటర్ కూడా మంచి డీటాక్స్ డ్రింక్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నీటిని తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్ని ప్రయోజనాలు కలుగుతాయో ఓసారి చూద్దాం.యాలకులు..ప్రతి వంటింట్లోను తప్పక ఉండే ఒక ముఖ్యమైన మసాలా దినుసు..దీని ఉపయోగాలు ప్రత్యేకించి పరిచయం అవసరం లేదు. సాధారణంగా మనం యాలకులను ఆయా వంటకాలకు మంచి ఫ్లేవర్ కోసం.. సువాసన కోసం వినియోగిస్తుంటాం. అయితే, ఈ యాలకులు మన ఆరోగ్యానికి కూడా దివ్యౌషధంగా పనిచేస్తుంది.రెండు పచ్చి ఏలకులను నీటిలో వేసి మరిగించి తాగడం వల్ల శరీరం, మనస్సు ప్రశాంతంగా ఉంటాయి. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. ఉదయం కాఫీ లేదా టీకి బదులుగా ఖాళీ కడుపుతో ఏలకుల నీటిని తాగడం వల్ల జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, గుండెల్లో మంట, అజీర్ణం నివారిస్తుంది. పచ్చి ఏలకుల నీటిలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. ఇది బ్యాక్టీరియాను చంపడం ద్వారా నోటిని రిఫ్రెష్ చేస్తుంది. అంతేకాదు..ఉదయం ఖాళీ కడుపుతో ఏలకుల నీటిని తాగడం వల్ల శరీరం నుండి టాక్సిన్స్, అదనపు నీటిని బయటకు పంపి, శరీరాన్ని శుభ్రపరచడానికి, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. యాలకులలోని గుణాలు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. శరీరం నుండి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.

## బిజినెస్

### టిసిఎస్‌లో 5వేల ఉద్యోగుల తగ్గుదల




**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద ఐటి సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో భారీగా ఉద్యోగులు తగ్గారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 5,000 మంది ఉద్యోగులు తగ్గారు. ఇదే విషయాన్ని ఆ సంస్థ స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో తెలిపింది. దీంతో డిసెంబర్ ముగింపు నాటికి మొత్తం ఉద్యోగుల సంఖ్య 6,07,354గా నమోదయ్యింది. క్రితం క్యూ3లో కంపెనీ నికర లాభాలు 12 శాతం పెరిగి రూ.12,380 కోట్లుగా చోటు చేసుకున్నాయి. ఇంతక్రితం ఏడాది 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.11.058 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ3లో కంపెనీ మొత్తం ఆదాయం 5.6 శాతం పెరిగి రూ.63,973 కోట్లకు చేరింది. డిసెంబర్ త్రైమాసికం ఫలితాల సందర్భంగా ఒక్కో షేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్‌తో పాటు, రూ.66 చొప్పున స్పెషల్ డివిడెండ్ చెల్లించనున్నట్లు టిసిఎస్ తెలిపింది. దీనికి జనవరి 17న రికార్డు తేదీగా తీసుకోనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 3న చెల్లింపులు జరుగుతాయని పేర్కొంది.

### హైదరాబాద్‌లో ఎలీ లిల్లీ జీసీసీ




హైదరాబాద్‌లో గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయనున్నట్టు ఫార్మా దిగ్గజం ఎలీ లిల్లీ ప్రకటించింది. డిజిటల్ వ్యూహాన్ని పటిష్ఠం చేసుకుని మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా 1,000కి పైగా నియామకాలు చేపట్టనున్నట్టు తెలిపింది. లిల్లీ క్యాపబిలిటీ సెంటర్ ఇండియాగా (ఎల్‌సీసీఐ) వ్యవహరించే ఈ కేంద్రం ప్రపంచవ్యాప్తంగా తమ అవసరాలకు అనుగుణంగా ఆటోమేషన్, కృత్రిమ మేధ, సాఫ్ట్‌వేర్ ప్రోడక్ట్ ఇంజనీరింగ్, క్లౌడ్ కంప్యూటింగ్‌లో తమ సామర్థ్యాలు విస్తరించేందుకు కృషి చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ ఏడాది మధ్య కాలానికి ఈ జీసీసీ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయని పేర్కొంది. కాగా నియామకాల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపింది. ప్రస్తుతం కంపెనీ బెంగళూరులో ఒక ఎల్‌సీసీఐ నిర్వహిస్తోంది. ప్రపంచం ఎదుర్కొంటున్న అతి తీవ్రమైన ఆరోగ్య సవాళ్లకు పరిష్కారాలు చూపే ఆధునిక టెక్నాలజీలు, సాధనాలు తయారు చేయగల వివిధ రంగాలకు చెందిన ఇంజనీర్లను ఎల్‌సీసీఐ హైదరాబాద్ సమీకరిస్తుం దని కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డియోగో రౌ చెప్పారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో పెరుగుతున్న హైదరాబాద్ ప్రాబల్యానికి ఈ పెట్టుబడి నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

# మైక్రోసాఫ్ట్‌లో కోతలు!




గ్లోబల్ దిగ్గజ టెక్నాలజీ కంపెనీ మైక్రోసాఫ్ట్ కొత్త ఏడాదిలో తమ ఉద్యోగులను తీవ్ర కలవరానికి గురి చేస్తోంది. ఆ సంస్థలో ఉద్యోగులను తొలగించనున్నట్లు వెల్లడించింది. కరోనా తర్వాత వేగంగా పుంజుకున్న ఐటి రంగంలో తమ ఉద్యోగాలకు ఢోకా లేదని భావించిన వారికి ఇది ఆందోళనకర అంశమే. ఈ కొత్త ఏడాది 2025లో ఉద్యోగాల కోతల కసరత్తును ప్రారంభించినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. ఇటీవలి వరకు ఆర్థిక మాంద్యం, ఖర్చుల నియంత్రణ, ఎఐ సాకులతో సిబ్బందికి ఎసరు పెట్టిన టెక్నాలజీ కంపెనీలు.. తాజాగా ప్రతిభ లేని వారిని ఇంటికి పంపిస్తున్నామని కొత్త పాటను అందుకున్నాయి. మైక్రోసాఫ్ట్ కూడా ఇదే తరహా ప్రకటన చేసింది. తమ కంపెనీలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిలో కొంత మందికి ఉద్వాసన పలుకుతున్నట్లు మైక్రోసాఫ్ట్ వర్గాలు వెల్లడించాయని అంతర్జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో టెక్, ఐటి రంగంలోని ఉద్యోగుల్లో మళ్లీ ఆందోళన మొదలయ్యింది. మైక్రోసాఫ్ట్‌లో మెరుగైన పనితీరు కనబరిచిన ఉద్యోగులను ప్రోత్సహిస్తామని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, వృత్తి జీవితంలో ఎదిగేందుకు తోడుంటామని.. కానీ పని చేయని వారిపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. మెరుగైన పనితీరు చూపించే వారి సంఖ్యను పెంచుకునే ప్రయత్నంలో భాగంగా కొంత మందిపై వేటు వేయాలని నిర్ణయించు కున్నట్లు తెలిపాయి. కంపెనీలోని మొత్తం ఉద్యోగుల్లో సుమారు 1 శాతం మందిని తొలగిస్తున్నట్లు సమాచారం. ఈ సంస్థ 2023లోనూ దాదాపు 10,000 మంది ఉద్యోగులను రోడ్డున పడేసింది. ఇది మొత్తం ఉద్యోగుల్లో 5 శాతంగా ఉంది. గత సంవత్సరం 2024లోనూ గేమింగ్ విభాగం నుంచి సుమారు 2000 మందికి ఉద్వాసన పలికింది. ఆర్థిక ఒత్తిళ్లు, మాంద్యం భయాలు, సరికొత్త టెక్నాలజీ అమలు వ్యూహాల నేపథ్యంలో ఈ 2025లోనూ గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థల్లో లేఆఫ్స్ ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తమ ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని పరిస్థితుల్లో పని చేస్తున్నామని గతంలో పలువురు టెకీలు సోషల్ మీడియా వేదికగా తమ ఆవేదన తెలియజేశారు. మందగమనం, ఆర్థిక ఒత్తిళ్ల మధ్య ఇతర టెక్ కంపెనీల్లోనూ తొలగింపులు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## మరో విభాగంలో అడుగు పెట్టిన టాటా డిజిటల్




టాటా న్యూ ఫిక్స్‌డ్ డిపాజిట్ల మార్కెట్‌ప్లేస్‌కు ప్రత్యేకత ఉంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ ప్రక్రియ. కస్టమర్‌లు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను పూర్తిగా ఆన్‌లైన్‌లో కేవలం 10 నిమిషాల్లో తెరవవచ్చు. లిక్విడేట్ చేయవచ్చు. దేశంలోనే అత్యంత విశ్వసనీయ కంపెనీల్లో టాటా గ్రూప్ ఒకటి. ఇక మార్కెట్ విలువ పరంగా కూడా దేశంలోనే ఇదే అతిపెద్ద సంస్థ అనే చెప్పవచ్చు. తాజాగా టాటా ఓ కీలక ప్రకటన చేసింది. చిప్పుడు చిన్న మొత్తాల పెట్టుబడుల విభాగంలోకి అడుగుపెట్టినట్లు టాటా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన టాటా డిజిటల్ తెలిపింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల కోసం టాటా న్యూ సూపర్ యాప్‌లో ఒక విభాగం ప్రారంభించినట్లు వెల్లడించింది. దీని ద్వారా ప్రముఖ బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల వద్ద ఇన్వెస్టర్లకు గరిష్టంగా 9.10 శాతం వరకు వడ్డీ రేటు పొందేలా ఎఫ్‌డీ చేయవచ్చని సంస్థ తెలిపింది. ప్రముఖ ఆర్థిక సంస్థలతో పాటు రూ. 1,000 నుండి ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిస్తుంది. టాటా న్యూ ఫిక్స్‌డ్ డిపాజిట్ల మార్కెట్‌ప్లేస్‌కు ప్రత్యేకత ఉంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ ప్రక్రియ. కస్టమర్‌లు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను పూర్తిగా ఆన్‌లైన్‌లో కేవలం 10 నిమిషాల్లో తెరవవచ్చు. లిక్విడేట్ చేయవచ్చు. ఇది ఎఫ్‌డీ వినియోగదారులకు ఉపయోగరంగా ఉంటుంది. ఇది ఎఫ్‌డీ పెట్టుబడులతో ముడిపడి ఉన్న సుదీర్ఘమైన రాత పని, బ్యాంకులను సందర్శించే ఇబ్బందులు తప్పుతాయి. కస్టమర్‌లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాను తెరవకుండానే ఎఫ్‌డిపై 9.1 శాతం వరకు వడ్డీ రేట్లను పొందవచ్చు. ×జ=ూా, జూా=జు, జ=×ూ×ూ వంటి అనేక రేటింగ్ ఏజెన్సీలు కంపెనీ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌ను మూల్యాంకనం చేసి, దాని ఆధారంగా రేటింగ్‌లు ఇస్తాయి. దీని ద్వారా అనుభవజ్ఞులైన ఇన్వెస్టర్లు, కొత్త వ్యక్తులు సులభంగా పెట్టుబడులు పెట్టవచ్చని టాటా డిజిటల్ చెబుతోంది. కస్టమర్లు కనీసం రూ.1,000 ఎఫ్‌డీ చేయగలరని కంపెనీ తెలిపింది. ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో వారు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) ద్వారా రూ. 5 లక్షల వరకు బ్యాంకు పెట్టుబడికి బీమా కూడా పొందుతారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ మార్కెట్‌ప్లేస్‌తో విశ్వసనీయ ప్రొవైడర్ల నుండి అధిక వడ్డీ రేట్లను అందించడం ద్వారా సామాన్యులకు ఫిక్స్‌డ్-రిటర్న్‌ల వంటి ఆర్థిక ఉత్పత్తుల పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కంపెనీ తెలిపింది.

## స్పోర్ట్స్

### ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి శాంసన్, సూర్య ఔట్..

# లక్కీ ఛాన్స్ పట్టేసిన ఫ్యూచర్ స్టార్?

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. ఈ ఐసీసీ టోర్నీకి అన్ని జట్లు సిద్ధమవుతున్నాయి. ఇంకా చాలా జట్లను ప్రకటించాల్సి ఉంది. ఇందులో భారత్ కూడా ఉంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా జట్టు ఎలా ఉంటుందో తెలుసుకోవాలని క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఇంతలో, ఒక మాజీ భారత ఓపెనర్ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును ఎంపిక చేశాడు. ఇందులో సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్‌లు చేర్చలేదు. అదే సమయంలో, యశస్వి జైస్వాల్‌ను అతని జట్టులో చేర్చి షాకిచ్చాడు.

**ఇంగ్లండ్‌తో భారత్ వన్డే సిరీస్‌కి రంగం సిద్ధం..**

ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ మూడు వన్డేల సిరీస్‌లో ఇంగ్లండ్‌తో తలపడనుంది. ఇందులో మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 6న నాగ్‌పూర్‌లో జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఇందులో టీం ఇండియా తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఈ టోర్నీకి భారత మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా తన భారత జట్టును ఎంపిక చేసుకున్నాడు.

**మాజీ ఓపెనర్ ఎవరిని డ్రాప్ చేశాడంటే..**

కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి ఆకాశ్ చోప్రా తన జట్టును ప్రారంభించాడు. రెండో ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్‌ని చేర్చారు. అదే సమయంలో యశస్వి జైస్వాల్‌ను కూడా తన జట్టులో ఎంపిక చేసుకున్నాడు. వీరితో పాటు విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ ఉన్నారు.




**ముగ్గురు ఆల్ రౌండర్లకు చోటు..**

ఆకాశ్ చోప్రా తన జట్టులో ముగ్గురు ఆల్ రౌండర్లను చేర్చుకున్నాడు. ఇందులో హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఉన్నారు. అదే సమయంలో కుల్దీప్ యాదవ్ రూపంలో నైపుణ్యం కలిగిన స్పిన్నర్‌ని చేర్చారు. భారత దిగ్గజాలు జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్ రూపంలో నలుగురు పేసర్లను ఉంచారు.

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఆకాష్ చోప్రా సెలక్ట్ చేసిన భారత జట్టు..**

రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్.

### స్టార్ డమ్‌తో వచ్చి ఆడతానంటే కష్టమే..

### అది కూడా ఉండాలిగా

**కొత్త వివాదానికి తెరలేపిన భజ్జీ**



భారత మాజీ క్రికెట్ స్టార్ హర్భజన్ సింగ్ తన సోషల్ మీడియా పోస్టుతో సంచలనం సృష్టించాడు. "ఎలిఫెంట్ మార్కెట్ గుండా నడిచినప్పుడు, పెయిడ్ డాగ్స్ మొరుగుతాయి" అంటూ హిందీ ఇడియమ్‌ను ఉపయోగించి అతను క్షుణ్ణంగా తన భావాలను వ్యక్తం చేశాడు. ఇది అభిమానుల మధ్య ఆసక్తిని పెంచింది, అతను ఈ పోస్టు ద్వారా కచ్చితంగా ఏమి సంకేతం ఇస్తున్నాడని వారు చర్చించడం ప్రారంభించారు. ఇటీవల జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్ 1-3 తేడాతో ఓటమి చెందిన తరుణంలో హర్భజన్ %దీజజ×%పై తన అభిప్రాయాలను స్పష్టంగా వెల్లడించాడు. అతను జట్టులోని "సూపర్ స్టార్ సంస్కృతి"ని విమర్శిస్తూ, ఆటగాళ్లను వారి ప్రతిష్టకన్నా ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేయాలని స్పష్టం చేశాడు. "సూపర్ స్టార్ కావాలనుకునేవారు ఇంట్లో ఉండాలి, ప్రదర్శకులు మాత్రమే జట్టుకు అవసరం," అని హర్భజన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో తెలిపాడు. ఇంగ్లండ్ టూర్‌కు ఎంపిక కావాలంటే ఆటగాళ్లు ఫామ్‌లో ఉండాలని, వారు కఠిన శ్రద్ధతో క్రికెట్ ఆడాలని అతను సూచించాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి స్టార్ ఆటగాళ్ల ఫామ్‌లో లేమి భారత జట్టుకు నిరాశ కలిగించింది. హర్భజన్ సూచనల ప్రకారం, ఆటగాళ్లు తమ ప్రదర్శనతోనే ఎంపిక కోసం పోటీ పడాలి.

### 16 ఏళ్ల కోహ్లీ 'కల' నెరవేరేనా..

**లక్ కలిసి వస్తే ఛాంపియన్స్ ట్రోఫీలో తగ్గేదేలే**



భారత క్రికెట్ సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ తన 16 ఏళ్ల కెరీర్‌లో ఎన్నో అద్భుతమైన రికార్డులు సృష్టించాడు. ఒకటిన్నర దశాబ్దం పాటు తన కెరీర్‌లో క్రికెట్ మైదానంలో వరుస రికార్డులు సృష్టించాడు. అయితే తన కెరీర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కసారి కూడా సెంచరీ చేయలేకపోయాడు. ఈ ఐసీసీ టోర్నీలో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు ఆడి 12 ఇన్నింగ్స్‌ల్లో 529 పరుగులు చేశాడు. ఈ సమయంలో, భారత లెజెండ్ బ్యాట్ నుండి 5 హాఫ్ సెంచరీలు వచ్చాయి. కానీ ఒక్క సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది, మరి 16 ఏళ్ల కరువును కోహ్లీ అంతం చేయగలడా లేదా క్రికెట్ పుస్తకంలో ఈ రికార్డును కూడా చేర్చగలడా అనేది చూడాలి. విరాట్ కోహ్లీ ఒకప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీకి చాలా దగ్గరగా వచ్చాడు. అతను సెంచరీకి కేవలం నాలుగు పరుగుల దూరంలో ఉండగా అజేయంగా వెనుదిరిగాడు. 2017లో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 265 పరుగులు చేసింది. దీంతో భారత్ 41వ ఓవర్‌లోనే లక్ష్యాన్ని ఛేదించింది. రోహిత్ శర్మ 123 పరుగులతో అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. కాగా, విరాట్ 78 బంతుల్లో 96 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో సెంచరీ సాధించాలన్న అతని కల కేవలం నాలుగు పరుగుల తేడాతో చెదిరిపోయింది. ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌పై విరాట్ కోహ్లీ అతిపెద్ద ఇన్నింగ్స్ ఆడిన సంగతి తెలిసిందే. త్వరలో ప్రారంభం కానున్న ఈ టోర్నీలో మరోసారి విరాట్‌కు బంగ్లాదేశ్ జట్టే మరోసారి స్వాగతం పలకనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో జరుగుతుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 23న టీమిండియా తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆ తర్వాత భారత జట్టు మార్చి 2న న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ టోర్నమెంట్ పాకిస్తాన్, దుబాయ్‌లో జరుగుతుంది. భారతదేశం అన్ని మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతాయి.

# జిమ్‌లో గాయపడిన రష్మిక.. ఇప్పుడెలా ఉందంటే.?




నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.

## డిటెక్టివ్‌గా మమ్ముట్టి

### 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు' ట్రైలర్ చూశారా.!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డొమినిక్ అండ్ ది లేడీస్ పర్సు తమిళ అగ్ర దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మమ్ముట్టి సొంత ప్రోడక్షన్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం రిపబ్లిక్ డే కానుకగా జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి ట్రైలర్‌ను వదిలారు మేకర్స్. ఈ మూవీ ట్రైలర్ చూస్తుంటే.. మమ్ముట్టి ఇందులో డొమినిక్ అనే డిటెక్టీవ్ పాత్రలో నటించబోతున్నాడు. ఆసుపత్రిలో దొరికిన లేడీస్ పర్సుకి సంబంధించి ఈ కథ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. తప్పిపోయిన ఆ లేడీస్ పర్స్ ఎవరిది అని డొమినిక్ కనిపెట్టాడా.. ఇంతకీ ఆ పర్స్‌లో ఏముంది.. ఈ పర్స్‌కి మర్డర్స్‌కి సంబంధం ఏంటి అనేది తెలియాలంటే ఈ సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాల్సిందే. డా.నీరజ్ రాజన్ ఈ సినిమాకు కథను అందిస్తుండగా.. గోకుల్ సురేష్ , సుస్మితా భట్ , విజి వెంకటేష్ , వినీత్ , విజయ్ బాబు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటించబోతున్నారు.





# బీచ్‌లో సూపర్ ఛిల్‌గా అలియాభట్

గ్లామరస్ రోల్స్‌తోపాటు నటనకు ఆస్కారమున్న పాత్రలు చేస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారే భామల్లో టాప్‌లో ఉంటుంది బాలీవుడ్ హీరోయిన్ అలియాభట్ గతేడాది జిగ్రా సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ భామ ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉంది. కాగా ప్రొఫెషనల్‌గా బిజీగా ఉండే ఈ బ్యూటీ షూటింగ్ పనుల నుంచి బ్రేక్ తీసుకుంది. ప్రస్తుతం వెకేషన్ టూర్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ భామ ఇంతకీ ఎక్కడికెళ్లిందో తెలుసా..? ప్రపంచ ప్రఖ్యాత టూరిజం స్పాట్స్‌లో ఒకటైన థాయ్‌లాండ్. బికినీలో థాయ్‌లాండ్ దీవుల్లోని సముద్రంలో జలకాలాడింది. సాగరతీరంలో విహరిస్తూ ప్రకృతిని అందాలను ఆస్వాదించింది. బ్లాక్ గాగుల్స్ పెట్టుకొని స్టైలిష్‌గా బోటు రైడ్ చేసింది. ఉదయాన్నే జిమ్ సెషన్‌కు వెళ్లింది. ఆ తర్వాత తనకిష్టమైన పుస్తకం చదివింది. అలియాభట్ థాయ్‌లాండ్ వెకేషన్‌లో సూపర్ ఛిల్ అవుట్ మూడ్‌లో ఉన్న ఫొటోలు ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. అలియాభట్ ప్రస్తుతం అల్ఫా, లవ్ అండ్ వార్ సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.




# రాయలసీమ నా అడ్డా..

### పవర్‌ఫుల్‌గా 'డాకు మహారాజ్' రిలీజ్ ట్రైలర్

నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ 2023లో వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రద్ధ శ్రీనాథ్, పగ్వా జైశ్వల్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మూవీ నుంచి రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఇప్పటికే మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకున్న విషయం తెలిసిందే. అయితే రిలీజ్ ట్రైలర్‌ను ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో లాంఛ్ చేద్దాం అనుకున్నారు. కానీ తిరుమల తొక్కిసలాట ఘటనలో భక్తులు మరణించడంతో ఈ వేడుకను వాయిదా వేశారు. దీంతో రిలీజ్ ట్రైలర్‌ను నేడు వదిలింది చిత్రబృందం.

# అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది?

### ఇంట్రెస్టింగ్‌గా ఆదిత్య ఓం బంధీ

లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బంధీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పోరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com